# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 7, నవంబర్ 2024 16 పేజీలు




## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.

2లో...

# రవాణా శాఖలో రాబందులు






**దోచుకో దాచుకో ప్రతి పనికి ఓ రేటు నిబంధనల పేరుతో అధికారుల చేతివాటం**


కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: దోచుకో దాచుకో.. నెల జీతం కంటే లంచాలే ఎక్కువ ఆ శాఖ అధికారులకు.. జీతాలు ఏమైనా తక్కువ మరి అంటే అది కూడా కాదు అనే సమాధానం వినిపిస్తోంది. అన్ని అలవెన్స్ తో కలిపి బాగానే రాష్ట్ర ప్రభుత్వం జీతాలు రవాణా శాఖ అధికారులు, సిబ్బందికి చెల్లిస్తుంది. అయిన సరే ఆ శాఖ అధికారులు చేతివాటం చూపించడంలో వారికి వారే సాటి మరి.. వాళ్ళు పెట్టిందే నిబంధన లేకపోతే రిజిస్ట్రేషన్, ఇతర కార్యకలాపాలు జరగవు. కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న జిల్లా రవాణా శాఖ కార్యాలయం అధికారుల బరితెగింపు అంతఇంతా కాదు ప్రతి పనికి ఓ లంచం ఫిక్స్ చేశారు. ఆ పని ప్రకారం లంచం ఇస్తేనే పనులు జరుగుతాయి లేకపోతే జరగవు. డైరెక్ట్ గా వెళ్ళే సామాన్య జనాలకు కొర్రీలు పెడుతూ కార్యాలయం చుట్టూ తిప్పడం అధికారులకు షరా మామూలే.. వారు అనుకుంటే రూల్స్ లేకపోతే రూల్స్ ఏమి ఉండవు.. ఫైల్స్ మీద కోడ్స్ ఉంటాయి. కోడ్ ప్రకారం ప్రతి రోజు సాయంత్రం అధికారుల బంధువులు,బినామీల పేరుతో ఉన్న అకౌంట్స్ లంచం డబ్బులు ఆన్లైన్ లావాదేవీల ద్వారా చేరుతుంటాయి.

2 లో..

## ప్రహరి లేని ప్రైవేటు పాఠశాల..?

### యథేచ్ఛగా పందుల స్వైర విహారం

### కార్మికుల సంక్షేమాన్ని మరిచిన సింగరేణి..?



రామగిరి- ప్రభాతవార్త: పిల్లల చక్కని చదువుకు నెలవై,వారి బంగారు భవితకు బాటలు పరిచే గుడి లాంటి బడి సమస్యల సాలెగూడుగా మారిపోయింది. పాఠశాల ఆవరణలో విచ్చలవిడిగా పందుల స్వైర విహారం, చెత్తాచెదారంతో పారిశుద్యం లోపించింది. ప్రస్తుత జనరేషన్ తల్లిదండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో బతుకుతున్నారు. కడు బీదవారైన సరే తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కడుపు మాడ్చుకోని అప్పులు చేస్తున్నారు.

2 లో..

## రసాబాసాగా మారిన చేపల పంపిణీ

2లో...



**గుండ్ల చెరువు సాక్షిగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల చేపల కొట్లాట**

**ఒకరిపై ఒకరు దూషణలు.. పోలీసులతో వాగ్వాదం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆదిపత్యపోరు రోజు రోజుకు తీవ్రతరం కావడంతో, చివరకు గంగపుత్రులు, ముదిరాజ్ కులస్తుల ఉపాధి మార్గమైన చెరువులలో ప్రభుత్వ చేప పిల్లలను వేసే అంశాన్ని సైతం రాజకీయ పార్టీల నాయకులు, ఒకరిపై ఒకరు దూషించుకోవడంతో, చేప పిల్లల పంపిణీ కార్యక్రమం రసాబాసాగా మారి గుండ్ల చెరువు సాక్షిగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతల చాపల కొట్లాట రోడ్డున పడిన సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆబాది జమ్మికుంటలోని గుండ్ల చెరువు వద్ద బుధవారం చోటుచేసుకుంది.

# రవాణా శాఖలో రాబందులు

మొదటి పేజీ తరువాయి...

లేదంటే అధికారులు చెప్పిన చోట ఏజెంట్స్ తీసుకెళ్ళి లంచం డబ్బులు ముట్టజెప్పుతుంటారు....రోడ్డు పై ఆ శాఖ అధికారులు నిలిచుంటే కాసుల వర్షం కురుస్తుంది అంతే... ఏదో ఒకటి సాకుగా చూపించి లంచం తీసుకువడం ఈ శాఖ అధికారులకు పరిపాటే.... రాష్ట్రంలో ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ ఇచ్చే శాఖల్లో రవాణా శాఖ ఒక్కటి..అటువంటి శాఖ ద్వారా ప్రభుత్వానికి ప్రతి రోజూ భారీగానే ఆదాయం సమకూరుతుంది.. వాహనాల రిజిస్ట్రేషన్లు,పర్మిట్ లు, పన్నులు, లైసెన్సులు, ఇలా ఇతర కార్యకలాపాలకు ద్వారా అధిక మొత్తంలో ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో చేరుతుంది.మరి అటువంటి రవాణా శాఖలో అధికారుల పనితీరు పనులకోసం కార్యాలయానికి వచ్చే ప్రజల పాలిట శాపంగా మారిందనే చెప్పవచ్చు.... సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎక్కడ లేని కొత్త నిబంధనలను అమలు చేసి వాహనదారుల దగ్గరి నుంచి ముక్కుపిండి లంచాలు వసూలు చేస్తున్నారు.. రైతుల దగ్గర లంచం వసూలే: కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ అవసరాలకు సరిపడా సాగు నీరు ఉండటంతో వ్యవసాయ అవసరాల కోసం రైతులు ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కూడా జంతువులకు బదులుగా ట్రాక్టర్ల తో పాటు,ఇతర టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చేస్తున్నారు...అంతవరకు బాగానే ఉన్నప్పటికి...వ్యవసాయ అవసరాల కోసం, ఉపాధి కోసం ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్న రైతులను రవాణా శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేయడానికి భారీగా లంచాలు వసూలు చేస్తూ,ఇచ్చిన వారికే రిజిస్ట్రేషన్ చేస్తున్నారు...లంచం ఇవ్వకపోతే డాక్యుమెంట్స్ లేవు అని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు....అప్పటికే ట్రాక్టర్ ల మీద ఫైనాన్స్ తీసుకొని వాహనాలు కొనుగోలు చేస్తూ ఉంటారు కాబట్టి ఎలాగైనా ఫైనాన్స్ బాధ తప్పదు అందుకే రవాణా శాఖ అధికారులు అడిగినంత ముట్టజెప్పి రిజిస్ట్రేషన్ చెపించుకుంటున్నారు.... ఆటోల



రిజిస్ట్రేషన్ కు మామూలే... దేశంలో ఎక్కడో మెట్రో పాలిటన్ నగరంలో అమలు చేసే నిబంధనలు ఇక్కడ అమలువుతాయని భారీగా లంచాలు తీసుకుంటూ ఆటో యజమానులకు రిజిస్ట్రేషన్ చేయకుండా రవాణా శాఖ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు....ఆటోలు రిజిస్ట్రేషన్ కావాలంటే సంబంధిత అధికారుల ప్రొసిడింగ్ కావాలని ఇబ్బందులు పెడుతున్నారని వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు....ఇవేమీ మాకు సంబంధం లేదు...మేము చెప్పిందే నిబంధన ..చేసేదే రూల్స్ అన్నట్లు రవాణా శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తోంది....రాష్ట్రంలో వేరే ఏ జిల్లాల్లో లేని నిబంధనలు,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి జిల్లాలోనే అమలు చేయడంపై రవాణా శాఖ అధికారుల అవినీతి, బరితెగింపుకు నిదర్శనంగా నిలుస్తుందనీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు....ఈ విషయంపై వివరణ కోరేందుకు జిల్లా రవాణా శాఖ కమిషనర్ కి పోన్ చేస్తే స్పందించలేదు..మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్ చక్రవర్తికి పోన్ చేస్తే ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ లో రైతు పట్టాదారు పాసుపుస్తకాలు ఒరిజినల్ చూస్తామని చెప్పనమే తప్ప, ఎటువంటి ఇబ్బంది పెట్టడం లేదన్నారు..ఆటోల రిజిస్ట్రేషన్ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకొని చెప్తాను అని పోన్ పెట్టేశారు.

# ప్రహరి లేని ప్రైవేటు పారశాల..?

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుత జనరేషన్ తల్లిదండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో బతుకుతున్నారు.కడు బీదవారైన సరే తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కడుపు మాడ్చుకోని అప్పులు చేస్తున్నారు.నాణ్యమైన విద్యకోసం ప్రైవేటు పారశాల బాట పడుతున్నారు.ఇందుకు కారణం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు గతంలో లాగా విద్యను భోదించకపోవడమేనని అత్యధిక శాతం తల్లిదండ్రులు నమ్ముతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన రీతిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులో లేకపోవడం,సిబ్బంది కొరత,సరైన మౌలిక వసతుల లేమి కూడా ప్రభుత్వ పాఠశాలల మనుగడకు శాపాలుగా మారుతున్నాయి.ఈ పరిస్థితులనే అదనుగా చేసుకోని అత్యధిక శాతం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతో పాటు పుస్తకాలు,యూనిఫాం,టై బెల్టులు ఇతరత్రా రూపంలో అదనంగా వసూలు చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వ నిబంధనలు ఉన్నట్టా..? లేనట్టా..? అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని ఓ ప్రైవేటు పాఠశాల ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు.అత్యధికంగా ఈ పాఠశాలలోనే ఫీజులు మోగుతున్నాయి.ఇక ఈ పాఠశాలలో ఇరుకు గదుల్లోనే బోధనలు.ఓ వైపు పాఠశాల చుట్టూ ప్రహరీ లేక పందులు స్వైర విహారం చేస్తున్నాయి.పరిసరాలను అపరిశుభ్రంగా చేస్తున్నాయి.ఆవరణలోనే ఇష్టారీతిన చెత్తచెదారం పడేయడంతో విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.ఇక వర్షాకాలం పరిస్థితి దేవుడెరుగు.చిన్నపాటి వర్షాలకే పాఠశాల ఆవరణ మొత్తం బురదమయంతో నిండి ఉంటుంది.సైకిళ్ళపై వచ్చే విద్యార్థులు బురదలో జారి పడే అవకాశం ఉంది.రోడ్డుకు దగ్గరగా టాయిలెట్స్ పాఠశాలకు దూరంగా ఉండడంతో వర్షం పడే సమయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు ఈ పాఠశాలపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# రసాబాసాగా మారిన చేపల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెలరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులను ప్రోత్సాహించే పథకంలో భాగంగా మత్సకారుల అభివృద్ధి కోసం చెరువుల్లో ప్రభుత్వమే సీడ్ రకానికి చెందిన చేప పిల్లలను తీసుకువచ్చి, 119 నియోజకవర్గాలలోని చెరువులలో కలుపుతుంది. అందులో భాగంగానే ఆబాది జమ్మికుంటలోని గుండ్ల చెరువులో చేప పిల్లల పంపిణీ కోసం ప్రోటోకాల్ నిబంధనల మేరకు స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ నేతలతో చెరువు వద్దకు రాగా, కాంగ్రెస్ పార్టీ పక్షాన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, సీనియర్ కాంగ్రెస్ నేత పొనగంటి మల్లయ్య, సుంకరి రమేష్‌ల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు చెరువుల వద్దకు నీటిలో చేప పిల్లలను కలుపే కార్యక్రమానికి హాజరై, చేప పిల్లలను ఇరు వర్గాలు చెరువులో చేపలను కలిపారు. అంత వరకు కార్యక్రమం సజావుగానే జరిగింది. ఆ తదుపరి హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి చెరువు వద్ద విలేకరులతో సమావేశం మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో 283 చెరువులు ఉన్నాయని, గతంలో 60లక్షల చేప పిల్లలను బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, కేవలం 26లక్షల చేప పిల్లల పంపిణీకి పథకాన్ని పరిమితం చేయడం దూరదృష్టకరమని కౌశిక్‌రెడ్డి అన్నారు. గత సంవత్సరం ఇదే గుండ్ల చెరువులో ఒక లక్ష 9వేల చేప పిల్లలను పంపిణీ చేసామని, ఈ యేడాది 54వేల చేప పిల్లలను పంపిణీ చేయడం భాదకరమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అనడంతో ఆ సమీపానే ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, పొనగంటి మల్లయ్యలు ఒక్కసారిగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడిన తీరుపై వారు వాగ్వాదానికి దిగారు. ఇది ప్రభుత్వ సంక్షేమ పథకమని, ఇది బిఆర్ఎస్ పార్టీ సమావేశం కాదని, మాట్లాడే పద్దతులు మార్చుకోవాలంటూ, ఒక్కసారిగా సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే తీరుపై విరుచుకుపడ్డారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చిందా..? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చిందా..? ఇంటికో ఉద్యోగం ఇచ్చిందా..? దళితులందరికి దళితబంధు ఎందుకు ఇవ్వలేదు..? బిసిబంధు అందరికి ఎందుకు ఇవ్వలేదని..? తీవ్రస్వరంతో



ప్రశ్నించారు. దీనిని అడ్డుకోవడానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, పర్లపల్లి రమేష్, జానీతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు వాగ్వాదానికి దిగారు. ఈ ఇరువర్గాలను శాంతింపజేయడానికి జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, ఎస్సై ఆరోగ్యం, పలువురు పోలీసులు కొద్దిసేపు పడరాని పాట్లు పడగా, వారితో రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు వాగ్వాదానికి దిగారు. చివరకు కాంగ్రెస్ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాట్లాడడాన్ని అడ్డుకోవడంతో పరిస్థితులు నెట్టివేసుకునే పరిస్థితికి వచ్చాయి. అక్కడి నుండి ఇరు వర్గాలను పోలీసులు పంపివేసే ప్రయత్నం చేసారు. ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిన్న, మొన్నటి వరకు అంత ఒక గూటి పక్షులే.. ఈ రాజకీయ పార్టీల నాయకుల ఆదిపత్యపోరులో మత్సకారులైన గంగపుత్రులు, ముదిరాజులు రెండు వేరు వేరు గ్రూపులుగా వీడకొట్టి, రాజకీయ పార్టీల నేతలు చివరకు కుల సంఘాలలో సైతం చిచ్చుపెట్టే పరిస్థితులను తీసుకువచ్చారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యుడు ఇరు రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు మత్స పారిశ్రామిక సహాకార సంఘాలలో చేపలు పట్టుకుని జీవిస్తున్న, గంగపుత్రులకు, ముదిరాజ్‌లకు అండగా నిలిచి, ఆదుకోవాల్సిన రాజకీయ పార్టీల నేతలు వారి ఆదిపత్యపోరులో కుల వృత్తుల వారిని సైతం రాజకీయంగా వాడుకోవడాన్ని, మత్స పారిశ్రామిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

# షీ టీం అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాసెస్ రెసిడెంటల్ స్కూల్ (బాయ్స్) (ఎజెపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్) గోదావరిఖనిలోని విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటి డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700, 100కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# కెడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణానికి నేడు మంత్రిచే శంకుస్థాపన




**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలో రూ. 75 లక్షలతో నిరి ్మంచే జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు మంథని బ్రాంచ్‌కు నేడు గురువారం ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయనున్నారని సహాకార కే ంద్రబా ్యంకు ఏజీఎం లోకే రాజశేఖర్, మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదశ్రీ తెలిపారు. స్థానికి సత్యసాయి నగర్‌లో నిరి ్మంచే ఈ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి కెడిసిసి బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, కెడిసిసి బ్యాంకు ముఖ్యకార్య నిర్వాహన అధికారి సత్యనారాయణ రావు, బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10గంటలకు కాటారంలో నూతనంగా మీనాక్షి కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను అదేవిధంగ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, మద్యాహ్నం 12గంటలకు రెడ్డిగాండ్ల కుల బందువుల ఆధ్వర్యంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### - రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.బుధవారం రోజున కొడిమ్యాల మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.కుటుంబ నిర్ధారణ వివరాలు తప్పులు లేకుండా సేకరించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.సర్వే పూర్తి అయిన తర్వాత ఇంటి గోడకు స్టిక్కర్ తప్పనిసరిగా అంటించాలని సర్వేలో అలసత్వం వహించరాదని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మధుసూదన్, డిఎంవో,డిఆర్‌డివో రఘువరన్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారిలో ఎక్కువ విశ్రాంత ఉద్యోగులే

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



సైబర్ నేరగాళ్ల చేతిలో ఇటీవల మోసపోతున్న వారిలో విశ్రాంత ఉద్యోగులే ఎక్కువని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సైబర్ క్రైమ్ ఎసిపి వెంకట రమణ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని మిలీనియం హాల్‌లో సీనియర్ సిటిజన్‌లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తిరికలేకుండా గడిపిన ఉద్యోగులు, వ్యాపారులు వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారని, మాట కలిపే వారి కోసం ఆశగా ఎదురు చూస్తూ కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుంటారని, ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ భయపెడుతున్నారని, కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారని, దీంతోనే వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యంతో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ, ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్ద మొత్తంలో డబ్బుండే అవకాశముందని, ఉన్నతాధికారులైతే పింఛన్ కూడా భారీగానే ఉంటుందని, పైగా వీరి పిల్లలు చాలా వరకు విదేశాల్లో ఉంటారని, ఇంకొందరు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతుంటారని, బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుందని, కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. స్టాక్ మార్కెట్, హోం లోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు ల్కెక్ కొడితే చాలా ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం, డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం, దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుత నేరాల తీరుపై అవగాహన పెంచుకోవాలని, తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దని, ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్‌కు అప్రమత్తంగా ఉండాలని, అత్యధిక లాభాలు వస్తాయనగానే ఆశపడొద్దని, డిజిటల్ అరెస్టులకు భయపడొద్దని, ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబర్‌కి ఫోన్ చేయాలి అని సూచించారు. సీనియర్ సిటిజన్ల కోసం కొన్ని ముఖ్యమైన భద్రత సూచనలు చేశారు. క్రెడిట్, డెబిట్ కార్డ్ నంబర్‌లు, పాస్‌వర్డ్‌లు, ఓటిపి మొదల్కైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్ల బాధితులను మాయ చేస్తారని, ఎవరెన్ని మాయలు చేసన ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. ఉచిత బహుమతులు, బహుమతులు, తక్కువ ధరకు మందులు, కార్డ్‌ను అందిస్తామనే నెపంతో మాయమాటలు చెప్పి కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలిస్తారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీనియర్ సిటిజన్‌లు బీమా పథకాలను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తారని, సైబర్ నేరగాళ్ళు బాధితుడిని పాలసీలను చేయమని ఒప్పించి, చివరకు బాధితుడిని మోసం చేస్తారని తెలిపారు. సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడని, ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు వృద్ధులను స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారని తెలిపారు. బ్యాంకులు, సంస్థలు, ఆధార్, పేటిఎం మొదల్కైన వాటి నుండి కాల్ చేస్తున్నామని ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు మొదల్కైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారని, సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకోవాలని, బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో అందె చంద్రయ్య మృతి

ఎల్లారెడ్డిపేట నవంబర్ 06 ;

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన అందే చంద్రయ్య (60 ) అనే వ్యక్తి గుండెపోటుతో బుధవారం ఉదయం మరణిం చారు, బుధవారం ఉదయం స్నానం చేస్తుండగా హఠాత్తుగా గుం డెపోటు రావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలిం చారు, అక్కడ డాక్టర్లు పరీక్షించే లోపే మరణించాడు, అతని కి బార్య సుగునవ్వ, కుమారులు సతీష్ ప్రశాంత్ కూతురు బాల్ లక్ష్మి ఉన్నారు, బుధవారం సాయంత్రం గ్రామ స్మశాన వాటికలో అంత్యక్రీయలు నిర్వహిం చడానికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఏర్పాటు చేస్తున్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు

**- సిఐ నిరంజన్ రెడ్డి**

మెటుపల్లి, ప్రభాతవార్త :



పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మండలంలోని వేంపేట గ్రామ శివారులో గిళీ 07గినీ 6840 నంబరు గల ట్రాలీ ఆటోలో అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా బుధవారం పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. ఆర్మూర్ కు చెందిన రంజిత్ కుమార్ అనే వ్యక్తి వేంపేట చుట్టుపక్క గ్రామాలలో సుమారు 20 క్వింటాల్ల పిడీఎస్ బియ్యం ను ఎలాంటి అనుమతి లేకుండా ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్మడానికి తీసుకొని వెళ్లుచుండగా.. పిడిఎస్ బియ్యం ఆటో ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. పిడిఎస్ బియ్యంను తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై వారికి అప్పగించి , ఆటోను సీజ్ చేసి,యజమానిని కోర్టులో హాజరుపరచనున్నట్లు సిఐ అన్నారు.

## మెట్‌పల్లిలో పట్టపగలే చోరీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి పట్టణంలో పట్టపగలు దొంగలు మహిళ మెడలో సుమారు నాలుగు తులాల బంగారు నగలు దోచుకెళ్లిన సంఘటన బుధవారం చోటుచేసు కుంది.వివరాల్లోకి వెళితే.. బాధితు రాలి కథనం ప్రకారం.. మెటుపల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీ 12వ వార్డులో నివాసం ఉంటున్న కందనవేణి వాణి అనే మహిళ ఆరుబయట మధ్యాన్నం తన కూతురికి అన్నం తినిపిస్తుండగా, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి సదరు మహిళపై దాడి చేశారు.దీంతో ఆమె కేకలు వేయడంతో కిందకు తోసి మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడు, నల్లపూసల గొలుసు ఎత్తుకెళ్లినట్లు,ఇట్టి నగలు సుమారు నాలుగు తులాలు ఉంటుందని బాధితురాలు తెలిపారు.చోరి సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించి, నిందితుల ముఖ చిత్రాలను బట్టి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు శుద్ధ జల యంత్రం అందజేత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు చేపూరి జ్యోతి రాజు బుధవారం శుద్ధ జల యంత్రాన్ని అందజేశారు. రాచకొండ నాగలింగం జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల తాగునీటి కొరకు శుద్ధ జల యంత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్రం కృష్ణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కుసుంబ జనార్దన్ చేతుల మీదుగా అందజేశారు. విద్యా కమిటీ చైరమన్ అసినిపర్తి శ్యామల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీత రాణి, ఉపాధ్యాయులు గుండి శ్రీలత, వంగ తిరుపతి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

.....స్థానిక టిఆర్ఎస్ నాయకుల పై గోదావరిఖని పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో తిరుపతి , రాజేష్ , వేణు తో పాటు మరో 30 మంది పై కేసు నమోదు చేశామని తెలిపారు .కార్యాలయంలో ఎలాంటి ధర్నాలకు, ఆందోళనలకు చేయడానికి వీలులేదని ,అయినా శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ,విధులు నిర్వహిస్తున్న కార్యాలయ సిబ్బందిని అడ్డుకున్నారనే.. డిప్యూటీ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సమస్యలు ఏవైనా తలెత్తినప్పుడు, సామరస్య పూర్వకంగా ,శాంతియుత మార్గంలో.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలా కాకుండా దౌర్జన్యాలు గాని ,ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు కానీ, చేయవద్దని ..చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసినా ...కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని పట్టణ పోలీసులు హెచ్చరించారు.

## షీ టీం అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాసెస్ రెసిడెంటల్ స్కూల్ (బాయ్స్ ) (ఎజెపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్) గోదావరిఖనిలోని విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700, 100కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## జాతీయస్థాయి అర్చరి క్రీడలకు ఎంపికైన సుల్తాన్పూర్ విద్యార్థి

ప్రభాతవార్త ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి తానిపర్తి యశ్వంత్ 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అర్జరి క్రీడలు నవంబర్ 4న మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్చరి అండర్ 17 కాంపౌండ్ విభాగంలో మూడో స్థానంలో బ్రౌన్జ్ మెడల్ సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు నవంబర్ 11 12 తేదీలలో గుజరాత్ లోని నయా గాడ్లు జరిగే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు జాతీయస్థాయికి ఎంపికపోవడం పట్ల సుల్తాన్పూర్ ప్రధాన ఉపాధ్యాయుడు ఎలిగేడు ఇన్చార్జి ఎంఈఓ ఏ నరేంద్ర చారి డివైస్ ఓ సురేష్ ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ శ్రీనివాస్ పాఠశాల పి ఈ టి శ్రీనివాస్ పేట సెక్రటరీ డాక్టర్ బి సురేందర్ లతోపాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు

## చిగురుమామిడి మాజీ సర్పంచ్ మృతి

చిగురుమామిడి, ప్రభాత వా

చిగురుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి ఎల్లయ్య బుధవారం రోజన మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించారని,ఎల్లయ్య మృతి చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య, బొమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, నాగెల్లి రాజిరెడ్డి, ఎస్ కే సిరాజ్,మహంకాళి కొమరయ్య, దేశిని రాజయ్య,తదితరులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు వార్డులో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుటుంబ సర్వే చేపట్టి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూసేందుకు ఈ సర్వే చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందని వారు పొందిన వారిని గుర్తించడం ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి జగదీశ్వర్ ఆర్ పి పావని, అంగన్వాడీ టీచర్ ప్రభ, యూత్ కాంగ్రెస్ నాయకుడు బలిజ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# చేపల విత్తన విడుదల కార్యక్రమం అడ్డగింత

**- మత్స్యకారుల ఆందోళన**

**- వెనుతిరిగిన అధికారులు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

.... చేపల విత్తనాలు చాలా చిన్నవిగా ఉన్నాయని మత్స్యకారులు అభ్యంతరం తెలపడంతో..అంతర్గాం మండలం ..ఎల్లంపల్లి చిల్లగుట్ట ...చెరువులో మత్స్యశాఖ అధికారులు చేపట్టిన విడుదల కార్యక్రమాన్ని వాయిదా వేశారు. చెపల విత్తనాలు చిన్న సైజ్ లో ఉన్నాయాని మత్స్యకారులు అ ందోళన చేశారు. ఈ సందర్భంగా మండల మత్స్యకారులు మాట్లాడుతూ..చెపపిల్లల సైజ్ 80 మిమి. నుండి 100 మిమీ ఉండాల్సి ఉండగా.. కేవలం 50 మిమీ. నుండి 60 మిమీ. ఉందని ఆరోపించారు. ఎల్లంపల్లి చెరువుకి 6 లక్షల 50 వేల చేప పిల్లలు రావాల్సి ఉండగా కేవలం 3 లక్షల చెపపిల్లలు మాత్రమే అధికారులు తీసుకువచ్చారని అసహనం వ్యక్తం చేశారు. అంతకుముందు సంఘం జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య , బోయుని శ్రీకాంత్, అయులయ్య ,బాదరవేని రవి ,తోకల రాజేందర్, వెంకటేష్ లు చెపపిల్లలను పరిశీలించారు. చిన్న సైజ్ పిల్లలను చెరువుల్లో వదలటం మూలంగా పెరుగుదల ఉండదని ,పిల్లలు చనిపోయే



ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టు నిర్లక్ష్యం మూలంగానే చిన్న సైజ్ చేప పిల్లలు తీసుకువస్తున్నరన్నారు.

# నూతన ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన జె. రాజశేఖర్

8 ఇంక్లైన్ కాలనీ ప్రభాతవార్త .



బుధవారం ఆర్‌జిఓసిఎం1 నూతన ప్రాజెక్టు ఆఫీసర్ గా జింగిటి రాజశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టినారు. ఉదయం ఫేస్ 2 భద్రకాళి అమ్మవారి ఆలయం లో పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టి సంతకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు ఆఫీసు సూపరింటెండెంట్ స్టాఫ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సాదరంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓసిఎం 1 మ్యాప్ ద్వారా గనిని వీక్షించి ప్రొడక్షన్ బ్లాస్టింగ్ స్థితిగతులను తెలుసుకొని తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆర్ జి ఓసి 1 ప్రొడక్షన్ స్థితి గతులను, యంత్రాల వినియోగం బ్లాస్టింగ్ మెటీరీయల్, పద్ధతులను మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కిషన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ శ్రీ డిటి రావు, ఐఎన్‌టియూసి నాయకులు గడ్డం తిరుపతి, డివైపిఎం సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఓఎస్ రాజీ రెడ్డి ఇతర అధికారులు మరియు ఆఫీసు స్టాఫ్ పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



బొంకూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో భాగంగా గొల్లపల్లి మండలంలోని బొంకూర్‌లో ఎఎంసి చైర్మన్ చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో ఈ సీజన్ నుంచే సన్నవడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని దళారులను నమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకోవాలని అన్నారు. ఎపిఎం త్రివేణి,ముల్కల్ల శ్రీనివాస్,క్యాస సాగర్,శేఖర్, మల్లేష్,చిన్నయ్య,కనపర్తి శ్రీనివాస్‌రావు, సాంబారి మల్లేష్, మహిళా సంఘాల సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బోనస్ చర్చలు

పాలకుర్తి ప్రభాతవార్త

కేశో రాం సిమెంట్ గుర్తింపు సంఘం కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ చర్చలు బుధవారంకు దారి తీస్తాయి. గత రెండు రోజుల నుండి యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, నేతృత్వంలో కార్మిక నాయకులు రిలే నిరాహార దీక్షలను చేస్తున్నారు. ప్రతి సంవత్సరం యాజమాన్యం ఇవ్వాల్సిన బోనస్ చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో యూనియన్ నాయకులు ఆందోళన బాట పట్టారు. కొత్త యాజమాన్యం కంపెనీని టేకోవర్ చేసిన దశలో ప్రతిష్ట నాఏర్పడింది గతంలో ఇస్తున్న మాదిరిగా ఇవ్వటం కుదరదని యాజమాన్యం చెప్పడంతో నాయకులు నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. ఈ దశలో యాజమాన్యం రెండు రోజుల గడువు కోరింది ఈ గడువు కాస్త బుధవారంతో ముగిసింది ఈ నేపథ్యంలో యాజమాన్యం ఆహ్వానం మేరకు యూనియన్ నాయకులు ఉదయం యాజమాన్యంతో చర్చలు జరపడం జరిగింది సుదీర్ గా మంతనాలు అనంతరం చర్చలు సాయంత్రానికి వాయిదా పడ్డాయి తిరిగి సాయంత్రం చర్చలు జరిగాయి. ఈ చర్చల సందర్భంగా యాజమాన్యం 30 వేల పైచిలుకు ఇవ్వటానికి అంగీకరించినట్టు తెలిసింది కానీ యూనియన్ నాయకులు ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించినట్టు సమాచారం. గతంలో ఇచ్చిన మాదిరిగా 46వేల 600 రూపాయలను ఇవ్వాల్సిందేనని మనోహర్ రెడ్డి దాడి మహేష్ నేతృత్వంలో యూనియన్ నాయకత్వం భీష్మించింది. రాత్రి పొద్దుపోయే సమయానికి కూడా చర్చలు కొనసాగుతున్నాయి

# ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

**8 ఇంక్లైన్ కాలనీ, ప్రభాతవార్త 06 అక్టోబర్:**

ఆర్జి2 ఏరియాలో ఐటి మేనేజర్ గా విధులు నిర్వహించి ఈరోజు స్వచ్ఛంద పదవి విరమణ పొందుతున్న బండి నారాయణ ను జిఎం కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు అఫిషియేటింగ్ ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ ఏరియా ముఖ్య అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. శ్రీ బండి నారాయణ గారు 27 సం.రాలు సింగరేణిలో వివిధ హోదాలలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమని అఫిషియేటింగ్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.మధుసూదన్ గారు అన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, అడిషనల్ మేనేజర్ క్వాలిటీ సుభాష్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్,ఎం.వి.టి.సి మేనేజర్ మురళీకృష్ణ, ఎస్ఇ జనార్ధన్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాధన్ ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# మోహన్ రావు పేట గ్రామంలో పొలం బాట

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో టీజీ ఎపీడీసీఎల్ సూపరిండెంట్ సాలియా నాయక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పొలాల వద్ద స్టాటర్లు, ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. లో వెల్లే సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడం తప్పనిసరి అన్నారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయరాదని రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాల గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డి ఈ గంగారం, టౌన్ ఏడిఈ అంజన్ రావు, రూరల్ ఏఈ శ్రీనివాస్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంతోపాటు మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. పట్టణంతోపాటు మండలానికి చెందిన 46 కల్యాణ లక్ష్మి చెక్కులకు సంబంధించిన 46 లక్షల 5వేల 336 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ పాటు పలువురు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగిం త

కోరుట్ల ప్రభాతవార్త



పట్టణంలోని రహీంపుర ప్రాంతానికి చెందిన అబ్దుల్ జావిద్ అనే వ్యక్తి గత ఆరు నెలల క్రితం పట్టణ శివారులోని జిఎస్ గార్డెన్ ప్రాంతంలో ఫోను పోగొట్టుకున్నాడు. ఫోను మిస్ అయ్యిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోనును రికవరీ చేసిన ఎస్ఐ శ్రీకాంత్ జావిద్ కు తన ఫోను అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరిదైనా అనుకోకుండా ఫోన్లు పోయిన, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సిఐఆర్ పోస్టల్ ద్వారా ఫోన్ ని గుర్తించి బాధితులకు అప్పగించే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వివరించారు

# ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా జరిగే విధంగా చూడాలి

**- జిల్లాలో పర్యటించిన ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావులేకుండా కొనుగోళ్ల సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున జిల్లాలోని పూడూర్ గ్రామం కొడిమ్యాల రామన్నపేట, గ్రామాల్లో ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దాన్యాన్ని మ్యాచ్‌రు వచ్చిన దాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకెపి సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని సెంటర్లలో వరిదాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల దాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్‌పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు. కమీషనర్ ఆరబోసిన దాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, డిఎంవో, డిఆర్‌డివో రఘువరన్, ఎమ్మార్వో, ఎంపిడివో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలి

**- లారీల కొరత లేకుండా చూడాలి**

**- జిల్లాలో పూర్తిస్థాయిలో దాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి**

**- జిల్లా ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ కర్ణన్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో పూర్తిస్థాయిలో దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఇంచార్జీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఎస్‌వో, డిఎంవో రైస్ మిల్లర్లు, జిల్లా అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు. మిల్లర్లు వాళ్ల యొక్క సమస్యలను కమీషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్యాడీ సీజన్లో ప్రతి ఒక్కరు మిల్లర్ ప్రభుత్వానికి సహకరించాలని దాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుంటూ మిల్లర్లు అధికారులకు సమన్వయంతో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. వారంలోగా దాన్యం కొనుగోలు ప్రక్రియను ట్యాగ్ చేస్తూ దొడ్డు బియ్యం అలాగే సన్నబియ్యం తక్కువ ఉన్నప్పటికీ జిల్లాలో పూర్తిస్థాయిలో త్వరితగతిన ప్యాడిని కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని అన్నారు. ఐకెపి సెంటర్లో ఏర్పాటు చేసిన దాన్యాన్ని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా గన్ని బ్యాగుల కొరత లేకుండా గన్నిబ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని,



దాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా యాజమాన్యులతో మాట్లాడుతూ మానిటరింగ్ చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాకలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిఎస్‌వో డిఎంవో అగ్రికల్చర్ ఆఫీసర్, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కన్నవారి పేరున సేవ చేయడం అభినందనీయం

**- చిగురు విద్యా సాగర్ రావు ఆలోచన స్ఫూర్తిదాయకం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.

కన్నవారి పేరున సేవలు చేయడం అభినందనీయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసూదన్ రావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు చిగురు విద్యా సాగర్ రావు గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నవారి పేరున గ్రామానికి చెందిన బీదవారికి, గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన ప్రతీ ఒక్కరిలో రావాలని అన్నారు. అప్పుడు తల్లిదండ్రుల రుణం తీర్చుకున్న వారవుతామని అన్నారు. కన్న తల్లిదండ్రులను గౌరవించడం, ప్రేమించడం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, నాయకులు పోతిపెద్ది రమణా రెడ్డి, రమేష్, మద్దెల దివాకర్, షేరు స్వామి, విద్యా సాగర్ రావు కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని సుద్దపల్లి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు బుధవారం వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి హేమలత మాట్లాడుతూ పశువులు ఉండే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మతిన్, వినీత్, నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి నదీమ్, కారోబార్ ప్రభాకర్, డైరి చైర్మన్ పన్నాల మహేష్, రైతులు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గౌడ్

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ క్రీడా మైదానంలో కరివేద సదాశివ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హస్పటల్ కరివేద సత్యనారాయణ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటల పోటీలు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహధారుడ్యాన్ని పెంచుతుందన్నారు. టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా రూ. 20వేలు, రెండవ బహుమతిగా రూ. 10వేలు గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత రెడ్డి, కీసర సంపత్, జనగాం శ్రీనివాస్, కీసర వెంకటేశ్, బీరం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## చేయి చేయి కలుపుదాం

**-ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలబడదాం అంటున్న అజయ్**

**-రేకులపల్లి ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ**

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున ఒగుల అజయ్ తన తమ్ముడు ఒగుల రాకేష్ చేతుల మీదుగా వాటర్ ఫిల్టర్ బహుకరించారు. ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు తాగడానికి మంచినీరు లేక చాలా రోజుల నుండి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఉపాధ్యాయులు ద్వారా తెలుసుకున్న అజయ్ విద్యార్థుల సమస్య తీర్చడానికి తనవంతుగా సహాయపడతానని ముందుకు వచ్చి వాటర్ ఫిల్టర్ బహుకరించారు. వాటర్ ఫిల్టర్‌ను ఎంఈవో నాగభూషణం చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులలో చాలా వరకు పేద విద్యార్థులే ఉంటారని వారికి కనీస సౌకర్యాల్లో లోటుపాట్లు లేకుండా వారు అన్ని రంగాల్లో ముందుండి పోటీపడాలనే తన ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలబడదం ప్రభుత్వ పాఠశాలలకు మనవంతుగా సహాయ సహకారాలు అందిద్దాం అని అజయ్ తెలిపారు. వాటర్ ఫిల్టర్ వచ్చిన ఆనందంలో పిల్లలంతా ఆనందంతో ఉత్సాహంతో అజయ్ అన్న మీ సహాయానికి ధన్యవాదాలు అంటూ అభిమానాన్ని కేరింతలు కొడుతూ చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రేకులపల్లి పాఠశాల ప్రదానోపాధ్యాయులు సమీర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, మండల కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, తుంగూర్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు మెరుగు విఘ్నేష్, శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు ఒగులా రాకేష్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులై ఉండి వారికి సంక్షేమ పథకాలు లభించకుంటే గనుక వారందరికీ అట్టి సంక్షేమ పథకాలను కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు తమ ఇండ్లకు వచ్చి సర్వేకు సంబంధించి సమాచారాన్ని సేకరిస్తారని, అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఇట్టి సర్వే ద్వారా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజల పట్ల ఒక సరైన అవగాహన వస్తుందని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాతరాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు సైతం తమకు అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, వైస్‌చైర్మన్ ఇందారపు రామన్న, తహశీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, గోధుర్ గ్రామంలో రెబ్బస్ శాంతికుమార్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను.గోధుర్ గ్రామంలో ఇటీవలే మరణించిన సంపంగి నాగదీప్ అనే బాలుడి కుటుంబ సభ్యులను. పరామర్శించారు. అనంతరం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో తండ్రాల వెంకటేష్ తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను తిమ్మాపూర్ గ్రామంలో నీరటి మల్లేష్ తల్లి ఇటీవలే మరణించగ వారి కుటుంబ సభ్యులనుఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి , బీఈఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రథమికోన్నత పాఠశాలను ఎంఈఓ బండారి మధు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన త్రాగునీటి మరుగుదొడ్లు టాయిలెట్స్ రూమ్స్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఉపాధ్యాయులను అడగగా పాఠశాల ప్రారంభమైన తర్వాత మధ్యలో బదిలీపై మేము వచ్చామని ఉపాధ్యాయులు సమాధానం ఇచ్చారు. వచ్చే సంవత్సరం నాణ్యమైన విద్యను అందించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచుతామని ఎంఈఓ కు హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ ను ఉపాధ్యాయ బృందం. కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్ లు ఎంఈఓ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, అశోక్, నరేష్, శివ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు



# ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిప్పన్నపేట ఐకెపి వరిదాన్యం కొనుగోలు కేంద్రంని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కేంద్రంలో మౌళిక సదుపాయాలు దాన్యం వివరాలు తేమ శాతం తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలని నాణ్యత ప్రమాణాల ప్రకారం దాన్యాన్ని సేకరించాలని నిర్వాహకులతో అన్నారు. వారితో అర్బన్ మండల తహశీల్దార్ రాంమోహన్, ఎపియం వి.గంగాధర్, సిసి విద్యాసాగర్, వివో అధ్యక్షురాలు లక్ష్మి పలువురు రైతులు కమిటీ సభ్యులు ఉన్నారు.

# దళిత అనాథ పిల్లలకి చేయూత

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన కొండ్ర ప్రహర్ష, పవన్‌కళ్యాణ్ నిరుపేద దళిత దంపతులు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెం దారు. వారి పిల్లలు ఆధ్యశ్రీ, ఆయాన్స్ ఇద్దరు అనాథల య్యారు. నిరుపేద అనాథ పిల్లలైన కొండ్ర ఆధ్యశ్రీ, కొండ్ర అయాన్స్ నిరుపేద కుటుంబం గురించి సమాచారం తెలుసుకున్న ఎస్పీఎఫ్‌ట్రస్ట్, జగిత్యాల మిత్రబృందం మానవత్వంతో స్పందించి అనాథ పిల్లలకు అండగా నిలిచారు. మానకొండూర్ మండల కేంద్రంలోని వేద హైస్కూల్‌లో చదువుతున్న ఇద్దరు పిల్లల వద్దకు ఎస్పీఎఫ్‌ట్రస్ట్, జగిత్యాల మిత్రబృందం సభ్యులు వెళ్లి పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్‌రెడ్డితో మాట్లాడి, పిల్లల కుటుంబ సమస్యల వివరాలను అడిగి తెలుసుకొని అనాథ పిల్లల స్కూల్ ఫీజును వారు పూర్తిగా చెల్లించారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రూ.ఒక లక్ష 30వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాన్ని ఇద్దరు పిల్లలకు ఎస్పీఎఫ్ ట్రస్ట్, జగిత్యాల మిత్రబృందం, ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్‌లాల్, స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ చార్ల వేణుమాధవ్‌రెడ్డి, పిఆర్‌టియు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, జగిత్యాల మిత్రబృందం మేఘరాజ్‌కుమార్, జి.శ్రీనివాస్, హుస్నాబాద్, ఏసీపీ వాసాల సతీష్, ఉదయ్‌కిరణ్‌రావు అందజేశారువేదా స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేష్, కొండ్ర రాజ్‌కుమార్, కొండ్ర పోచయ్య, కొండ్ర వెంకటస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్ధతు ధర

**-మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందజేస్తున్న మద్ధతు ధరను పొందాలని మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని దేవంపల్లి సొసైటీ ఆధ్వర్యంలో లలితాపూర్, దేవంపల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి లతాప్రభాకర్‌రెడ్డితో కలిసి మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్ అందించనుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కొమురయ్య, ఎల్లయ్య, కొండయ్య, సీఈవో మల్లికార్జున్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# వేంపేట లో ఉచిత పశువైద్య శిబిరం

మెటుపల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మండలం వేంపేట గ్రామంలో జాతీయ సేవాపథకం లో భాగంగా పశువైద్య కళాశాల, పొలాస వ్యవసాయ కళాశాల అధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయగా.. రైతులు పెద్ద సంఖ్యలో తమ పశువులను తీసుకువచ్చి వాటి అనారోగ్య సమస్యలకు, గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స ను చేయించారు. అదేవిధంగా గ్రామంలోని గేదెలు, ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు.అనంతరం పశు వైద్య అధికారులు పశు పోషణలో తీసుకోవాల్సి నటువంటి జాగ్రత్తలను రైతులకు వివరించారు .ఈ కార్యమంలో మెటుపల్లి మండల పశువైద్యాధికారిని మనీషా,పశు వైద్యులు అశోక్,ప్రియాంక,సురేష్, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా. యేల్లా గౌడ్, డా.( రత్నాకర్ డా. జి. ప్రజ్ఞ,విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో వి హెచ్ఎస్ ఎన్ డి ప్రోగ్రాం నిర్వహణ

మెటుపల్లి అర్బన్, ప్రభాతవార్త :



అంగన్వాడి సెంటర్లో ప్రతి నెల నిర్వహించే విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం మెటువల్లి పట్టణంలోని ఇంద్రనగర్ అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అంగ న్వాడి పిల్లలందరికీ ఎత్తులు బరువులు పరీక్షించడం జరిగింది. దాంతోపాటు పిల్లలకు కోడిగుడ్లను,బాల అమృతంను అందించినారు తదనంతరం గర్భిణీలకు తల్లులకు కిషోర బాలికలకు పోషకాహారం పై మరియు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సిహెచ్ విజయలక్ష్మి, ఆయ పద్మ, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని గుండం పల్లి, గొర్రెపల్లి. కూస్తాపూర్, రత్నపూర్, సిరిపూర్, మొగిలిపేట, ఓబులాపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వంతడపుల పుష్పలత నర్సయ్య బుధవారం ప్రార్నరబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్లు ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2320/ కామన్ గ్రేడ్ ధాన్యానికి 2300/ చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందేవిధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వీర్ సింగ్, యం.పి.డి.ఓ జగదీష్, ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు లక్ష్మీరాజం, రమేశ్, స్రవంతి, ఆయా గ్రామాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వి.ఓ.ఏ. లు, కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# గురుకులాలని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**- టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. బుధవారం టిఆర్ఎస్ భవనంలో నిర్వహించిన సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 31 న ఫుడ్ పాయిజన్ జరిగింది అన్నారు..మొదట 30మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారు రెండు మూడు రోజుల తర్వాత బాధిత విద్యార్థిని ల సంఖ్య 60 కి చేరిందని అస్వస్థకు గురైన కొంతమంది విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో నిమ్స్ కు తరలించారు అన్నారు . ఎనిమిదో తరగతి చదువుతున్న మహాలక్ష్మి అనే విద్యార్థిని వెంటిలేటర్ పైన చికిత్స పొందు తుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని బాధితులకు అండగా బీ ఆర్ ఎస్ పార్టీ వుంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కినా 11 నెలల కాలంలో 30 మందికి పైగా విద్యార్థులు మరణించారని 450 మంది విద్యార్థులక ఫుడ్ పాయిజన్ అయిందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే అంటి పెట్టుకున్నా కూడా ఇంతవరకు పట్టించుకున్న పాపన పోలేదని విద్యార్థులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపు వుందని గద్దె నెక్కక ముందూ ఒక మాట గద్దె నెక్కిన తరువాతవ సమస్యలు గాలి కి వదిలేశారు అన్నారు.






## ఓటర్ నమోదు,ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రములోని ట్రైబల్ వెల్ ఫేర్ కళాశాలలో స్వీప్ 2024 కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఓటర్ నమోదు,ఓటు హక్కు వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ,సూపరిండెంట్ రమేష్,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,అంగన్ వాడి కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ పంచాయతీ సిబ్బందిని కనీస వేతనం అమలు చేయాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల దీ క్ష**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల వేతనాలు అందించాలని జిపి యూనియన్ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షా బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గ్రామపం చాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా వేతనాలు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయకపోవడం ప్రభుత్వాల దివాలా కోరు విధానాలకు నిదర్శనం అన్నారు. తరాలు మారిన ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ బ్రతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు . నవంబర్ 20వ తేదీలోపు గ్రామపంచాయతీ కార్మికుల న్యాయ మైన సమస్యలు అన్నింటిని పరిష్కరిం చకుంటే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరిం చారు.ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ , వర్కోలు మల్లయ్య , మహేష్ , శేఖర్ , శ్రీనివాస్ , అంజయ్య , నర్సయ్య , లక్ష్మణ్ , రవీందర్ , రాజు , అనిల్ , పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థి ఎంపిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి నితిన్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గౌడ్ తెలిపారు. బుధవారం విద్యార్థిని కరస్పాండెంట్ సంతోష్ గౌడ్ అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల నవంబర్ 2 వ తారీఖున పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డీ బాలుర విభాగంలో నితిన్ ఎంపికై మాదాపూర్ మండలం తుర్కపల్లి జిల్లా యాదాద్రి భువనగిరి పాఠశాల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 7 తారీఖు నుండి 9 వ తారీకు వరకు జరిగే రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడోత్సవాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. పాఠశాల నుండి గత సంవత్సరంలో విద్యార్థులు కబడ్డీ పోటీలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు ఈ సంవత్సరం విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి ఎంపికై పేరు ప్రతిష్ఠలు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బిజ్జు, మార్టిన్ లూథర్ ,పి ఈ టి మదన్, తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని స్వచ్ఛత పచ్చదనం పాటించాలి

**కళాకారుల సారథి శ్రీధర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గ్రామాన్ని స్వచ్ఛధనంగా పచ్చదనంగా పాటించాలని కళాకారుల సారధి ఎడమల శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛధనం పచ్చదనం ప్లాస్టిక్ నిషేధం పై కళా జాత ముస్తాబాద్ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళా బృందం అవగాహన కళా ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మానవజాతి మనుగడకు మూలం చెట్లు అన్నారు . పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన గ్రామం నుండి తరిమి వేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు శ్రీరాముల రామచంద్రం గద్దం శ్రీనివాస్ వంతడుపుల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐకెపి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపిఎం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముత్తారం, మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపిఎం పద్మ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ , యోగ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద తెలిపారు ఈ సందర్భంగా కబడ్డీ యోగ పోటీలో రీశ్వంత్, దీపక్ లిఖిత ఎంపిక పట్ల బుధవారం అభినందించారు . అనంతరం ప్రధానోపాధ్యాయులు లి. శారద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈనెల 7 ,9 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే కబడ్డీ పోటీ లో విద్యార్థులు పాల్గొనడం జరుగుతుంది ఓబిసీ సెక్రటరీ నర్రా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీలకు దంత పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్లో విద్యార్థినీలకు రోహిణి ఫౌండేషన్, ఎన్టీపీసీ సిఎస్ఆర్ సం యుక్త ఆధ్వర్యంలో బుధ వారం దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థినీలకు వైద్యులు దంత పరీక్షలు చేసి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, వైద్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

గంభీరావుపేట ప్రభాతవా ర్త

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం విధించిన మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వము అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోట లింగం, ఎడబోయిన ప్రభాకర్, ఐకెపి సెంటర్ ఇంచార్జ్ అక్క పల్లి మంజుల. సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, పెద్ద వేణి మల్లయ్య, ఎర్ర నరసయ్య రాంరావు, జంగం రాజు, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, రాజ శేఖర్, దేవయ్య, లింగం యాదవ్. లచ్చయ్య, దేవయ్య , మహేష్,, వెంకటి, శంకర్, ముత్యంరావులతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# ప్రాణం పోయిన.. తల తెగిపడ్డ.. దళితులకు అండగానే ఉంటా

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలో దళితులను ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా, వారికి స్వయం ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఆనాడు కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకంను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి, ఒక్కొక్క దళితునికి 10లక్షల రూపాయలను వారికి అందజేయడం జరిగిందని, అప్పటి వరకు మరో ఐదువేల మందికి 50వేలు మొదలుకుని, 5లక్షల వరకు రెండోవ విడుత సొమ్ము బ్యాంకుల్లో లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10నెలలు అయిన, దళితబంధు రెండో విడుతను విడుదల చేయకపోవడం సిగ్గుచేటని, హుజూరాబాద్ బీఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. దళితులకు అండగా నిలిచి, అండగా ఉంటానని, ప్రాణం పోయిన, తల తెగిపడ్డ దళితులకు డబ్బులు ఇప్పించి తీరుతానని కౌశిక్‌రెడ్డి శపథం చేసారు. ఈ నెల 9వ తేదిన హుజూరాబాద్‌లోని తన ఇంటి వద్ద దళితబంధు ఆగిపోయిన దళితుల నుండి ఇంటి ముందు టెంట్ వేసుకుని, వారి నుండి దరఖాస్తులు తీసుకుంటానని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను కొనాలని, సన్నాలకు బోనస్ ఇవ్వాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. రైతులకు ప్రభుత్వంపై నమ్మకం లేకనే, ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అకౌంట్లను ఫ్రీజింగ్ చేసి, దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు తనపై కాం గ్రెస్ నాయకులు కావాలని బదనం చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలలో పలుమార్లు దళితబంధుపై ప్రభుత్వాన్ని నిలదీసానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. దళితుల నుండి దరఖాస్తులను తీసుకుని, జిల్లా కలెక్టర్ వద్దకు తానే స్వయంగా వెళ్తానని కౌశిక్‌రెడ్డి వివరించారు. రైతాంగం ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటుండడంతో క్వింటాలుకు 900 రూపాయల వరకు నష్టపోతున్నారని కౌశిక్ అన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేసామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే చేసారని, మిగిలిన 60శాతం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతులు 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని, రైతుల రుణమాఫీ, బోనస్, రైతుబీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువున ముంచిందన్నారు. పత్తి పండించిన రైతులకు 7000-7500 ఇస్తానని చెప్పిన కాం గ్రెస్ ప్రభుత్వం కనీసం 5000 రూపాయల చెల్లించడం లేదని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు ముత్యం రాజు, శ్రీనివాస్ గౌడ్, నరేష్, సదానందం, మారపల్లి సుశీల, ఇమ్రాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణం స్పందించి బాధితులకు న్యాయం చేయాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

### కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్ చేరుకున్న సిపి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డులు చెక్ చేశారు. సిబ్బందితో మాట్లాడి వారు చేసే విధులు, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారుల, సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పనితీరు, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100 కాల్స్‌కి స్పందించి, వారు సంఘటన స్థలంకి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్నెట్ టైంలో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని, బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకున్నారు. పెట్రో కార్ వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటెక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్ (హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్)లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడీలు, డిసీలు, సస్పెక్ట్ షీట్స్‌ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్‌లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడళ్ళ వద్ద విసిబుల్ పోలీసింగ్ ఉండాలని, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని, గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలు కాపాడటంలో సి పి ఆర్ ఫస్ట్ ఎయిడ్ కీలకం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా ప్రతి గ్రామంలో CPR , FIRST AID పై శిక్షణ ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించాలి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో మొదటి సారిగా స్పందించేది ఆ పరిసరాల్లో ఉన్న వివిధ షాప్ లలో ఉన్న వారిని,వారికి CPR , FIRST AID గురించి అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపడవచ్చు అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా జిల్లాలోని రహదారులకు ప్రక్కన దుకాణాలు పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు మొదలైనవాటిని నడుపుతున్న పౌరులకు కార్డియో పల్మనరీ రిససిటేషన్ (CPR) ప్రథమచికిత్స (FIRST AID )పై బుధవారం ఫంక్షన్ హాల్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నారని అన్నారు, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు . ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో CPR , FIRST AID శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు. రోడ్ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తులకి అవార్డ్స్ మరియు రివార్డ్స్ అందజేశారు.ం ోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాల్లో, స్పృహ తప్పి పడిపోయిన సందర్భంగా లో , ఎండ దెబ్బ తగిలిన సందగర్భాల్లో,పాము కాటుకు గురైన సందర్భాల్లో, గుండె పోటు వచ్చిన సందర్భాల్లో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలని వైద్య నిపుణులచే అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్ , డాక్టర్ గడ్డం అరవింద్ డాక్టర్ లక్ష్మణ్ వినయ్ ప్రశాంత్ , సి.ఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్.ఐలు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న వారిలో ఎక్కువ విశ్రాంత ఉద్యోగులే

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

### ఎన్టీపీసీ మిలినియం హాల్‌లో సీనియర్ సిటిజన్‌లకు అవగాహన




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల చేతిలో ఇటీవల మోసపోతున్న వారిలో విశ్రాంత ఉద్యోగులే ఎక్కువని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సైబర్ క్రైమ్ ఎసిపి వెంకట రమణ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని మిలినియం హాల్‌లో సీనియర్ సిటిజన్‌లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తీరికలేకుండా గడిపిన ఉద్యోగులు, వ్యాపారులు వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారని, మాట కలిపే వారి కోసం ఆశగా ఎదురు చూస్తూ కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుంటారని, ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ భయపెడుతున్నారని, కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారని, దీంతోనే వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యంతో సైబర్ జాగృకత దివాస్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ, ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్ద మొత్తంలో డబ్బుండే అవకాశముందని, ఉన్నతాధికారులైతే పింఛన్ కూడా భారీగానే ఉంటుందని, పైగా వీరి పిల్లలు చాలా వరకు విదేశాల్లో ఉంటారని, ఇంకొందరు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతుంటారని, బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుందని, కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. స్టాక్ మార్కెట్, హోం లోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలా ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం, డబ్బు ఇవ్వకపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం, దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుత నేరాల తీరుపై అవగాహన పెంచుకోవాలని, తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దని, ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్‌కు అప్రమత్తంగా ఉండాలని, అత్యధిక లాభాలు వస్తాయనగానే ఆశపడొద్దని, డిజిటల్ అరెస్టులకు భయపడొద్దని, ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబర్‌కి ఫోన్ చేయాలి అని సూచించారు. సీనియర్ సిటిజన్ల కోసం కొన్ని ముఖ్యమైన భద్రత సూచనలు చేశారు. క్రెడిట్, డెబిట్ కార్డ్ నంబర్‌లు, పాస్‌వర్డ్‌లు, ఓటిపి మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులను మాయ చేస్తారని, ఎవరెన్ని మాయలు చేసిన ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. ఉచిత బహుమతులు, బహుమతులు, తక్కువ ధరకు మందులు, కార్డ్‌ను అందిస్తామనే నెపంతో మాయమాటలు చెప్పి కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలిస్తారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీనియర్ సిటిజన్‌లు బీమా పథకాలను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తారని, సైబర్ నేరగాళ్ళు బాధితుడిని పాలసీలను చేయమని ఒప్పించి, చివరకు బాధితుడిని మోసం చేస్తారని తెలిపారు. సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్‌ను అందజేస్తాడని, ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు వృద్ధులను స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారని తెలిపారు. బ్యాంకులు, సంస్థలు, ఆధార్, పేటిఎం మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నామని ఓటిపిలు, పాస్‌వర్డ్‌లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారని, సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకోవాలని, బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణలో భాగంగా స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పలు ప్రాంతాల్లో పరిశీలించారు. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో అనంతరం చిగురుమామిడి మండల కేంద్రంలోని 10 వార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను బుధవారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఇట్టి సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు



పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కలెక్టర్ సూచించారు . సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. చిగురుమామిడి ఎంపీడీవో బి మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**తిమ్మాపూర్, ప్రభాత వార్త, నవంబర్, 6:** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదన్నారు. తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు. గురువారం కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.



## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన డిఆర్ఓ

**కరీంనగర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను బుధవారం డిఆర్ఓ( ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) బి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదిని పరిశీలించారు. అనంతరం సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ (ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. నిజులీ గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ మహేశ్వర్ రాజకీయ పార్టీల నాయకులు మడుపు మోహన్ చారి (కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), నాంపల్లి శ్రీనివాస్ (బీజేపీ), బర్కత్ ఆలి (ఎంఐఎం), కళ్యాణపు ఆగయ్య (టీడీపీ), సిరిసిల్ల అంజయ్య (బీఎస్పీ) పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సాన్వి విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు అక్టోబర్ 27 నుంచి నవంబర్ ఒకటవ తేదీ వరకు కరీంనగర్ లోని వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయిలోని ఎస్ జి ఎఫ్ క్రీడాంశాల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. అందులో హ్యాండ్ బాల్ లో శివ చరణ్ బాస్కెట్బాల్ లో రామ్ చరణ్ ,కబడ్డీ సందీప్, అథ్లెటిక్స్ విభాగంలో మనోజ్, క్రిష్ కుమార్, తరుణ్, కోకోలో ప్రణయ్ ఫుట్ బాల్ లొ మోతే రవితేజ, తైక్వాందో భానోత్ జగదీష్ లు రాష్ట్రస్థాయికి జిల్లా తరఫున ఎంపికైనట్లు తెలియజేశారు. వారిని కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్ అభినందించారు. కార్యక్రమం లొ ప్రిన్సిపల్ ప్రసాద్ వ్యాయామ శిక్షకులు అఖిల్, అజయ్, సుభాష్, మోహన్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగేలా చూడాలి మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం



### ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

**కరీంనగర్,ప్రభాత వార్త:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం మధురానగర్ లో ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు



చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్ ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

### సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహారెడ్డి




**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో బుధవారం సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాదాపు 100 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లడుతూ ఇటీవల కాలంలో రోజు రోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు జరిగే తీరుపట్ల అవగాహనా కలిగివుండాలని అన్నారు. చాలా వరకు ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్ మరియు మెసేజ్ లకు స్పందించి వారి ఖాతాల్లో గల డబ్బును కోల్పోతున్నారన్నారు.ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ , ఆన్లైన్ నందు జరిగే మోసాలు, వాయిస్ క్లోనింగ్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏమార్చి ఖాతాల్లో గల డబ్బును దొంగిలించే విధానాలపై అవగాహనా కల్పించామన్నారు. వాటిని అడ్డుకోవాలంటే సైబర్ నేరగాళ్లు నిత్యం మారుస్తున్న పంథాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి, రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నుండి మోహన్ రెడ్డి , కేశవ రెడ్డి, రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కు ఆర్థిక సహాయం అందజేత



**తిమ్మాపూర్, ప్రభాత వార్త, నవంబర్, 6:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామపంచాయతీ లో పంపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎలగందుల భూమయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు బుధవారం నేదునూరు లో ఎలగందుల భూమయ్య ఇంటికి వెళ్లి మాట్లాడి అధైర్య పడకు అండగా ఉంటానని ఆయన కు అస్పత్రి ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రెడ్డిగాని రాజు, మామిడి అనిల్ కుమార్, మొగిలి, నీలం జగన్, అనిల్, కుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామం బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నేడు గురువారం రోజున మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంస్థ సభ్యులు పిల్లి తిరుపతి,బోయిని వంశీకృష్ణ,కుమ్మం నవీన్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జి దేవి, డాక్టర్ సిహెచ్ దయాకర్ తో పాటు ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొంటారని అన్నారు. డయాబెటిస్,బిపి,షుగర్,గుండె సంధిత వ్యాధులు,పక్షవాతం, కీళ్లనొప్పులు, తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నవాబుపేట గ్రామ ప్రజలతో బాటు ఇతర గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




# బీర్‌పూర్‌లో ఘనంగా అఖండ దీపోత్సవం

***బీర్‌పూర్,ప్రభాతవార్త :***

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని బీర్‌పూర్ గ్రామంలోని హరిజన కాలనీలో కార్తీకమాసం సందర్బంగా హిందూ చైతన్య అఖండ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.దీపోత్సవంలో భాగంగా దేవుడు విగ్రహాలను గుడి నుండి ఎదుర్కొచ్చి అందరి మద్యన దేవతల కళ్యాణం నిర్వహించి తదుపరి దీపోత్సవాలు కార్యక్రమం కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా కార్యక్రమ నిర్వాహకులు మధుకుమార్ ఆచార్యులు,సంతోష కుమారాచార్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలని,దేశాన్ని,ధర్మాన్ని కాపాడుకోవాలని హిందూ చైతన్య అఖండ దిపోత్సవం ప్రతి గ్రామంలో చేయడం ద్వారా అందరికీ మంచి జరుగుతుందని హిందువులందరికీ చైతన్యం తీసుకురాలన్నదే తమ ఉద్దేశం అన్నారు.కులాలకు అతీతంగా అందరు ఒక్కటే అనే భావనతో మెలగాలని ఐక్యంగా ఉండాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలీయా నాయక్

### ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

***జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :***

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లిలో పొలం బాట కార్యక్రమం సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలీయా నాయక్ నిర్వహించారు.దీని ముఖ్య ఉద్దేశం రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలి.అలాగే ఓల్టేజీ సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్‌లను అమర్చుకోవడం తప్పనిసరి అని చెప్పారు.విద్యుత్ సరఫరా ఏమన్నా సమస్యలు ఉంటే మీ యొక్క విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలి అని పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచేలు ఏర్పాటు చేయరాదు అని తద్వారా రైతులు,పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా



చూసుకోవాలి.ఎక్కడైనా ప్రమాదం సంబవించే చోటు ఉంటే మీ అధికారులకు వెంట వెంటనే తెలిపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ గంగారాం జగిత్యాల టౌన్ ఏడిఈ జవహర్‌లాల్ నాయక్,చెల్‌గల్ ఏఈ శ్రీధర్,చెల్‌గల్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

### నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అద్యక్షులు గంగారాం డిమాండ్

***జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :***

జగిత్యాలలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయిందని,గంటల్లో వేయిళ్లల కొద్ది బిల్లుల రూపంలో అమాయకుల రక్తం తాగుతున్నారని నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం ఆరోపించారు.బుధవారం జగిత్యాలలో పాత్రికేయులతో మాట్లాడుతూ గత 15 రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రిలో పై చర్యలు తీసుకోవాలని అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్‌లో చేస్తున్న 11 అంశాలపై కూడిన వినతిపత్రం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం బాధకరమన్నారు.రాష్ట్ర మెడికల్ బోర్డు నిమ్స్ వారు నిర్ణయించిన రేట్లు కాకుండా నచ్చిన రేట్లలో బిల్లులు వేస్తూ అమాయకులను దగా చేస్తున్న హాస్పిటల్‌లపై తక్షణమే జిల్లా కలెక్టర్,జిల్లా మెడికల్ సూపర్టెంట్,జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్,స్పందించి అధిక మొత్తంలో బిల్లులు గుంజుతున్న హాస్పిటల్‌లపై చర్యలు తీసుకోవాలని గంగారాం డిమాండ్ చేశారు.హాస్పిటల్స్ ల్యాబ్స్‌లో అనుమతి పత్రం ఒకరిది చేసేవారు మరొకరు




అవగాహన లేని వారితో పరీక్షలు చేయించి రిపోర్ట్స్ తారుమారు అవకాశం ఉందని తీసుకొని ఇలాంటి హాస్పిటల్‌పై చర్యలు తీసుకొని యెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయ్యడానికి కూడా వెనుకాడబోమని గంగారాం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలగందుల రాజేంద్రప్రసాద్,పట్టణ అధ్యక్షులు దేవ్‌సింగ్‌రాథోడ్,నియోజకవర్గ ఇంచార్జీ సంగెపు ముత్తు,మండల అధ్యక్షులు బాలే వరుణ్‌కుమార్,జిల్లా ఇంచార్జీ నక్క రమేష్,జిల్లా జనరల్ సెక్రెటరీ సాతారం పద్మ,జిల్లా కన్వీనర్ వరికోట శైలజ,సభ్యులు చొప్పదండి చంద్రయ్య,సతీష్,గడుగు విజయ్,సభ్యులు పాల్గొన్నారు.

## పీరీలు నిలబెట్టే ప్రాంతంలో మురికి నీరు పీర్ల పండుగ వస్తే తప్ప గుర్తుకురాని వైనం

***జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :***

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ గ్రామంలో ప్రసిద్దిగాంచిన పీరీలు నిలబెట్టే ప్రాంతం వద్ద ఊర్లో ఉన్న మురికి నీరంతా చేరుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారు.ఊర్లో పీర్ల పండుగ వస్తే ప్రాంతాన్ని చూసే నాధుడే కరువయ్యారు.పండుగస్తే ఆర్బాటాలు తప్ప సుందరీకరణం శూన్యం ఇకనైనా స్థానిక నాయకులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ స్పందించి మురికి నీరు పీరీలు నిలబెట్టే ప్రాంతం లోనికి రాకుండా తాత్కాలిక నిర్మాణాలు కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.స్థానికుడు బుర్ర శ్రావణ్‌గౌడ్ మాట్లాడుతూ అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి అందరికి కావాల్సింది అలాంటి పీరీలు నిలబెట్టే ప్రాంతంలోకి మురికినీరు చేరడం బాధాకరం సంబంధిత అధికారులు స్పందించి మురికినీరు రాకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రాంతంలోనికి నీళ్లు





రాకుండా చూడాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

***బుగ్గారం,ప్రభాతవార్త :***



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి 25 మంది లబ్దిదారులకు 25 లక్షలు రూపాయలు విలువగల చెక్కులు,అలాగే 30 సిఎంఆర్ఎఫ్ చెక్కులు రూ.7.61 లక్షల చెక్కులను అర్హులైన లబ్దిదారులకు అందించారు.అనంతరం చిన్నాపూర్,బుగ్గారం,సిరికొండ వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర 2320 గ్రేడ్ ఎ,2300 సాధరణ రకం క్వింటాలుకు రైతులు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,డైరెక్టర్‌లు పేరుమండ్ల ఎల్లాగౌడ్,పెరుక రమేష్,ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్,ఎఇవోలు,ప్యాక్స్ సిఈవో అయ్యోరి రాజేష్,మండల నాయకులు వేముల సుభాష్,నగునూరి నర్సాగౌడ్,దమ్మ నర్సింగం,తాండ్ర అశోక్,తదితర రైతులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాఫిక్ ఎస్సై

***జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :***



జగిత్యాల ట్రాఫిక్ ఎస్సైగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన మల్లేశం బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్బంగా ఆయన ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేయగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలీయా నాయక్ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

***జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :***

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లిలో పొలం బాట కార్యక్రమం సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలీయా నాయక్ నిర్వహించారు.దీని ముఖ్య ఉద్దేశం రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలి.అలాగే ఓల్టేజీ సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్‌లను అమర్చుకోవడం తప్పనిసరి అని చెప్పారు.విద్యుత్ సరఫరా ఏమన్నా సమస్యలు ఉంటే మీ యొక్క విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలి అని పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచేలు ఏర్పాటు చేయరాదు అని తద్వారా రైతులు,పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి.ఎక్కడైనా ప్రమాదం సంబవించే చోటు ఉంటే మీ అధికారులకు వెంట వెంటనే తెలిపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ గంగారాం జగిత్యాల టౌన్ ఏడిఈ జవహర్‌లాల్ నాయక్,చెల్‌గల్ ఏఈ శ్రీధర్,చెల్‌గల్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తా

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**
**- పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి ప్రభాతవార్త.....

రైతుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు అన్నారు పెద్దపల్లి నిమ్మనపల్లి లోని మహాలక్ష్మి , సుల్తానాబాద్ మండలం చిన్నకల్వలలోని వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్ ను స్థానిక నాయకులతో, జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి, సేకరణను అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారని , పెద్దపల్లి నియోజకవర్గంలో3 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరిస్తారని చెప్పారు. 8 నుండి 12 వరకు మ్యాచర్ తో పత్తిని తీసుకువస్తే క్వింటాలకు 7,500 లు ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని, పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారని అన్నారు. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వడ్లు, ఇటు పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమను ఫోన్ల ద్వారా నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పెద్దపల్లి మార్కెట్



చైర్మన్ ఈర్ల స్వరూప, మార్కెట్ వైస్ చైర్మన్ లు, మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా మార్కెట్ అధికారులు, మార్కెట్ సెక్రెటరీ, సీసీఐ అధికారులు, పత్తి మిల్లు యజమాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, అబ్బాయ్య, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలి

**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త...

ప్రభుత్వ ఆసుపత్రులలోని సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక, మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నయ్య గౌడ్ మేనకోడలు వంగ శ్రీవాణి ని డెలివరీ కోసం ఆసుపత్రిలో చేర్పించగా పండంటి



ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగిందని, తల్లి బిడ్డలు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి డబ్బులు పెట్టడం మానుకోవాలి అన్నారు. గతంలోనూ అన్నయ్య గౌడ్ కుటుంబ సభ్యులైన కోడళ్ళు ఇదే ఆస్పత్రిలో ప్రసూతి జరిగిందన్నారు. అపార అనుభవం గల వైద్యులు ఉన్నారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆస్పత్రిలో మెరుగైన ఆధునిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవికీ, స్టాఫ్ కు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత వారిని ఘనంగా సన్మానించారు

# క్రీడలతో విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి

**-విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి**
**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త..

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు అన్నారు పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 17 బాల బాలికల ఖో ఖో పోటీలను బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లయిన సుల్తానాబాద్ లో రానున్న రోజుల్లోనూ క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి క్రీడాకారులు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్,



సురేందర్, దాసరి రమేష్, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ,మండల చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టోల్గేట్ కార్మికులకు బోనస్



పాలకుర్తి ప్రభాతవార్త.

బసంత్ నగర్ టోల్గేట్ కార్మికులకు ఉద్యోగులకు ఫేర్వేస్ యాజమాన్యం దీపావళి బోనస్ అందజేసింది. 2014 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం ఇప్పటివరకు బోనస్ ప్రకటించలేదు. ఈ విషయాన్ని ఉద్యోగులు కార్మికులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేశో రాం సిమెంట్ కర్మాగారం కాంటాక్ట్ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు సూరా సమ్మయ్య దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన యాజమాన్యంతో మాట్లాడి ప్రతి కార్మికుడికి 5000 రూపాయల చొప్పున బోనస్ ఇప్పించారు. సమ్మయ్య బోనస్ ఇప్పించడంలో సఫలీకృతం కావడం పట్ల సంస్థ సిబ్బంది ఆయనను సత్కరించారు.

# ఓసిఎం। నూతన ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన జె. రాజశేఖర్

8 ఇంక్లైన్ కాలనీ ప్రభాతవార్త .

బుధవారం ఆర్జిఓసిఎం1 నూతన ప్రాజెక్టు ఆఫీసర్ గా జింగిటి రాజశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టినారు. ఉదయం ఫేస్ 2 భద్రకాళి అమ్మవారి ఆలయం లో పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టి సంతకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు ఆఫీసు సూపరింటెండెంట్ స్టాఫ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సాదరంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓసిఎం 1 మ్యాప్ ద్వారా గనిని వీక్షించి ప్రొడక్షన్ బ్లాస్టింగ్ స్థితిగతులను తెలుసుకొని తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆర్ జి ఓసి 1 ప్రొడక్షన్ స్థితి గతులను, యంత్రాల వినియోగం బ్లాస్టింగ్ మెటీరియల్, పద్దతులను మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కిషన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ శ్రీ డిటి రావు, ఐఎన్టియూసి నాయకులు గడ్డం తిరుపతి, డివైపిఎం సునిల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఓఎస్ రాజీ రెడ్డి ఇతర అధికారులు మరియు ఆఫీసు స్టాఫ్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# హాండ్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం

పెద్దపల్లి ప్రభాత వార్త...



తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుండి 4 వరకు ఆసిఫాబాద్ లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని అత్యుత్తమ ఆటతీరుతో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించింది . పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ సమయంలోనే ఎక్కువగా సాధన చేసి, అత్యుత్తమ ఆటతీరు కనబరిచిన విద్యార్థినిని, పతాక సాధనలో కృషి చేసిన పిఇటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

# దళిత ఎస్ఐ బలవణ్మరణానికి కారకులను శిక్షించాలి

పెద్దపల్లి ప్రభాతవార్త :




కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో పని చేసిన దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు, డా. జిలుక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనును పైఅధికారి కులం పేరుతో వేధించాడని ఆరోపించారు. అధికారి వేధింపులు పడలేక శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశానని ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం సదరు అధికారిని ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, మృతుడి భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పోరిక ఉదయ్ సింగ్, చక్రవర్తి, ఆరేపల్లి క్రాంతి కిరణ్, మొగిలి, ఎర్ర మోహన్ కృష్ణ, బాధిత కుటుంబ సభ్యురాలు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాత వార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ ప్రాక్టికల్ ల్యాబ్ ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లం అంతర్జాతీయ భాష అని ఇందులో మంచి ప్రావీణ్యం సాధించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ గంగా ప్రసాద్, ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, హబీబ్, వంశీకృష్ణ, ప్రశాంత్ సుబ్రహ్మణ్యం, సంజీవ్ జయదేవ, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ దుర్గా, కథలాపూర్ ప్రిన్సిపాల్ నారాయణ, మెట్పల్లి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు, సంక్షేమ పథకాల పై కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు,కళాకారులు గడ్డం దేవయ్య,పూహూరు సంజీవ్, అంతర్పుల ర్యూన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, మరియు గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బోయనిపల్లి మండలంలో ఘనంగా ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం పురస్కరించుకొని బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు తడగొండ లో ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో పెద్దమాలయం నుండి గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీగా తరలి వెళ్ళగా తడగొండ లో అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా గ్రామంలో డీజే చప్పుడుతో ర్యాలీగా తరలి సంబరాలు జరుపుకున్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ ముఖ్య పాత్ర పోషిస్తూ రైతుకు వెన్నుదన్నుగా ఉంటుందని అన్నారు. రైతుతోపాటు ట్రాక్టర్ యజమాని సైతం మట్టిని నమ్ముకుని బతుకుతున్నమన్నారు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నామని అలాంటి ట్రాక్టర్ యజమానులను ప్రభుత్వాలు సబ్సిడీ పరంగా రుణాలపరంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, గుంటి శంకర్, సింగరేణి డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రేండ్ల గంగరాజు,బొజ్జ ప్రభాకర్ ఉపాధ్యక్షులు గోగురి తిరుపతిరెడ్డి, బొయిని పరశురాములు,ప్రధాన కార్యదర్శి శీలం గంగారెడ్డి, క్యాషియర్ మహేష్, బొజ్జ రవి, చిందాం శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, కన్నం రాజు ,ఎడపల్లి లచ్చయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

-అంకతి సత్యం

నిడమనూరు, నవంబరు 06, ప్రభాతవార్త:

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కులగణన సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ మార్కెట్ చైర్మన్ ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# కుల గణనకు అందరూ సహకరించాలి

..కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగనల సర్వేకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేలో ప్రతి కుటుంబ ఆర్థిక పరిస్థితులు విద్యా పరిస్థితులు ప్రభుత్వానికి అవగాహన మవుతాయని ఇంకా లబ్ధిదారులకు ఏం చేయాలి అనే ఆలోచన కలుగుతుంది అన్నారు ఇంటి యజమాని పూర్తిస్థాయిలో ఎలాంటి తప్పులు లేకుండా తప్పుడు సమాచారం ఇవ్వకుండా సర్వే అధికారులకు సహకరించాలని కోరారుసరైన సమాచారాన్ని సర్వేలో పొందుపరిచినట్లయితే లబ్ధిదారులకు చేయాల్సిన సంక్షేమాన్ని చేయడానికి సులభతరం అవుతుందని అన్నారు చొప్పదండి మండలంలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక ..

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇ ప్పనపల్లి జిల్లా పరిషత్ బాలు రమణతో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రోజు కృష్ణ తెలిపారు ఈనెల 8వ తేదీ నుండి యధాద్రి జిల్లా భువనగిరిలో లో నిర్వహించేఅండర్ 14 విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల విద్యార్థి టీ. తరుణ్ కుమార్ (8 వ తరగతి) ఎంపికైనదని తెలిపారు. ఈనెల రెండవ తేదీన హుజురాబాద్ లో నిర్వహించినఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారురాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే టీ తరుణ్ కుమార్ ను, శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు.

# పూర్తి సమాచారాన్ని సర్వే అధికారులకు ఇవ్వాలి

..మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ




**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కు ప్రతి ఒక్కరు పూర్తి సమాచారాన్ని అందించాలని మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి ప్రత్యేక అధికారి ప్రియదర్శిని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు ఈ మేరకు పట్టణంలో పలు వార్డులు వారు తిరిగి సర్వే విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆరు నుండి ఈనెల 8 వరకు ఇంటి వివరాలను సేకరిస్తూ స్టిక్కర్లను అంటిస్తున్నట్లు తెలిపారు ప్రతి కుటుంబ యజమాని తప్పకుండా ఆధార్ కార్డు రేషన్ కార్డు పాస్ బుక్ పట్టాదారు బుక్కు వృత్తి ఉద్యోగం తదితర విషయాలతో పాటు రుణాల విషయాలను కూడా అధికారులకు తెలుపాలని సూచించారు ప్రతి ఒక్కరూ పూర్తి సమాచారాన్ని అందించాలని కోరారు

చొప్పదండి వార్త

# సరస్వతి ఆలయానికి గోమాతను అందజేసిన దంపతులు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన దంపతులు గోమాతను అందజేసిభక్తిని చాటుకున్నారు ఈ మేరకు అర్న కొండకు చెందిన పిల్లల మర్రి విజయలక్ష్మి బుచ్చయ్య, పిల్లలమర్రి అనూష రామన్న దంపతులు గోవును కార్తీక మాసం సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయానికి అందజేశారు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులు లకు గోమాతను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు మేఘన అక్షయ్ కుమార్ హైమావతి జ్ఞాన సరస్వ ఆలయ భక్తులు గుర్రం మల్లారెడి పాల్గొన్నారు

# భాషా నైపుణ్యాలను ఉపాధ్యాయులు వెలికి తీయాలి

..జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థుల్లో దాగి ఉన్న భాషా నైపుణ్యాలను ఉపాధ్యాయులు వెలికితీయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి హెచ్ వి ఎస్ జనార్దన్ రావు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు ఉపాధ్యాయులు అంకితభావంతో విధుల నిర్వర్తించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలను సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బందిని అందరిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కులాన్ని తప్పకుండా సర్వే అధికారులకు తెలపాలి

చొప్పదండి ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు కులాన్ని తప్పకుండా తప్పు లేకుండా సర్వే అధికారులకు తెలుపాలని కుర్మ యువజన చైతన్య సమితి జిల్లా కార్యదర్శి రాజన్నల తిరుపతి కోరారు బీసీ బి అని సూచించకుండా దాని అనుబంధంగా ఉన్న ఉప కులాన్ని తప్పకుండా సర్వేలో పొందుపరచాలని కోరారు సర్వేకు ప్రజలు సహకరించాలని అన్నారు గొల్ల కురుమ యాదవ అని కొందరు రాపిస్తారని అలా కాకుండా స్పష్టంగా ఏ ఉపకులంగా ఉంటే అ ఆకులాన్ని సర్వే అధికారులకు తెలుపాలని కోరారు

# వేములవాడ వార్త

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుపై సమావేశం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ రెవెన్యూ డివిజినల్ అధికారి రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గురించి చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం బుధవారం ఆఖరి రోజని ఆర్‌డివో తెలిపారు. ఈరోజు వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నమోదు చేసుకున్న ఓటర్ల వివరాలను బూత్ లెవల్ అధికారులు ఈనెల 13వ తేది వరకు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ 31 డిసెంబర్ వరకు కొనసాగనన్నారు. డిసెంబర్ 31 వరకు కొత్త ఓటర్ నమోదు, చనిపోయిన ఓటర్స్ తొలగింపు, డబుల్ ఓటర్స్ తొలగింపు, ఓటర్ పేర్లు తప్పు, ఒప్పుల సవరణ, ఓటర్ల స్థల మార్పిడి వంటి తదితర ప్రక్రియ కొనసాగునన్నారు. జనవరి 6న తుది జాబితా వెలువడునన్నారు. ఈ సమావేశంకు రాజకీయ పార్టీల ప్రతినిధులు వి. నిత్యానంద రావు (కాంగ్రెస్), పోలాస నరేందర్ (బిఆర్ఎస్), పి. హన్మాండ్లు (బిజెపి), సిహెచ్ రామస్వామి గౌడ్ ( టిడిపి ) పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల డిప్యూటి తహశీల్దార్ జి. రజిత, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీం లు పాల్గొన్నారు.

## ఛలో కామారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ

### - ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ లో మండల విధ్యాధికారి భూక్య బన్నాజీ చేతుల మీదుగా ఎస్‌సి, ఎస్‌టి యుఎస్ తెలంగాణ విద్యా మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. డిసెంబర్ 1, 2వ తేదిలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సంఘం పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీ అజయ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు మారంపల్లి రాజయ్య, కార్యదర్శి కట్కూరి ముఖేష్, వంకాయల లక్ష్మీరాజం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన విద్యార్థిని రియాన్సీ నికి అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక, ఎంఎల్‌హెచ్‌పి నవ్య జ్యోతి, ఎఎన్ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు వసంత, రమణ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా రణధీర్ రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.

తెలుగు దేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా చందుర్తి మండలం బండపల్లి మాజీ ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా టిడిపి కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న రణధీర్ రెడ్డికి పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా గడ్డం రణధీర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో వేములవాడ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస రెడ్డికి గడ్డం రణధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెప్యాల గణేష్ సోదరి వివాహ వేడుకల్లో వేములవాడ నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు పాల్గొన్నారు. బుధవారం చందుర్తి మండలం సనుగుల గోవింద రాజుల స్వామి ఆలయంలో జరిగిన ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, రుద్రంగి మండలాల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, తిరుపతి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జలగం కిషన్ రావు, సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, మాడిశెట్టి ఆనందం, దయ్యాల కమలాకర్, కంటే రెడ్డి, లింగంపల్లి కరుణాకర్ తదితరులున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

### - బిజెపి మండల అధ్యక్షులు రాకేష్

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే ద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షులు రాకేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చాలా మంది కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి పేర్లు కూడా రేషన్ కార్డులో చేర్చాలని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు కూడా రాష్ట్రంలో మంజూరు చేయలేకపోయిందని అన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రబుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో చాలా సంక్షేమ పథకాలు రేషన్ కార్డుతో ముడిపెట్టి ఉన్నాయని, రేషన్ కార్డులో పేరు నమోదు కాకపోవడం వల్ల లక్షలాది మంది నిరుపేదలు సంక్షేమ పథకాలకు ఇప్పటికీ దూరంగా ఉన్నారని, ఈ కుటుంబ సర్వే ద్వారానైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి వ్యక్తికి రేషన్ కార్డు ఇవ్వాలని అన్నారు.

## మండలంలో సమగ్ర కుల గణన పూర్తి

రామగిరి ప్రభాతవార్త

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే రామగిరి మండలం లో బుధవారం తో పూర్తి అయిందని ఎంపీడీవో శైలజరాని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం వరకు 13,900 కుటుంబాలను సర్వేకొరకు గుర్తించి వారి ఇళ్ళకు స్టిక్కెర్స్ అతికించడం జరిగిందన్నారు. దీనికి గాను మొత్తం 106 మంది ఎన్యూమరేటర్స్ మరియు 11 మంది సూపర్ వైజర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈనెల 9వ తేది నుండి పూర్తి స్థాయి లో సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, ప్రభాతవార్త.




విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఎస్సీ సాంఘికక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. రుదంగ్రి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఈ నెల 1వ తేదీ నుంచి డైట్ ఛార్జీలు పెంచిందని అన్నారు. తద్వారా విద్యార్థులకు వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు, ఐదుసార్లు పండ్లు అందివ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే సబ్బులు, నూనె ఇతర కాస్మోటిక్ ఛార్జిలు పెంచడం జరిగిందని అన్నారు. పది సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు డైట్ ఛార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి బదిలీ సహజం

### - బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఉద్యోగికి బదిలీ అనేది సహజమని పలువురు వక్తలు అన్నారు. కొనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా సన్మానం చేశారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కటకం శ్రీనివాస్, జంగిటి రాజు, మాణిక్య సంధ్యారాణి, పీచు సుభాష్ రెడ్డి, తారా చంద్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళీ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

### - కొనరావుపేట ఎస్ఐగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

కొనరావుపేట, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని కొనరావుపేట నూతన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న వెంటనే అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా పెడుతామని అన్నారు. పోలీసులకు ప్రజలు ఎల్లప్పుడూ సహకారం అందించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ రెడ్డిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్**

రామగిరి ప్రభాతవార్తా



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకున్నారు. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలని, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలన్నారు. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ నక్క ప్రసాద్ రావు, ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఉన్నారు.




## బాధ్యతలు స్వీకరించిన ఏఎస్ఐ స్వామి

రామగిరి ప్రభాతవా ర్త



రామగిరి ఏఎస్ఐ గా ఈదునూరి స్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు.1989 లో కానిస్టేబుల్ గా చేరి మల్లాపూర్, కాటారం ,కథలాపూర్ ,బసంత్ నగర్, కమాన్ పూర్ లలో కాని స్టేబుల్ గా విధులు నిర్వహించారు. అనం తరం 2014 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. అనంతరం పెద్దపల్లి ట్రాఫిక్ ఘట్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సమయంలో ఆయనకు ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. అనంతరం ఆయనను రామగిరి పోలీస్ స్టేషన్కు ఏఎస్ఐగా బదిలీ చేశారు. దీంతో ఆయన బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐరన్ హెల్తీ చైల్డ్ పరీక్షలు

రామగిరి ప్రభాతవార్త



రోహిణి ఫౌండేషన్ ద్వారా ఎన్టిపిసి యాజమాన్యం సహకారంతో బేగంపేట ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం రోజు ఐరన్ హెల్తీ చైల్డ్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థికి రక్త పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు మందులు మూడు నెలల కోర్స్ ఇవ్వడం జరిగిందన్నారు.దంత సమస్యలు ఉన్నవారికి రెండవ విడతలో పరీక్షలు కూడా జరుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అచ్యుత్, శివచందన, నికిత, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ రావు, శ్రీనివాస్ ,సంపత్, గీతారాణి ,మంగ ,శ్రీదేవి ,స్వరూప పాల్గొన్నారు.

## పరమేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త



మాన్థని మండలంలోని కమాన్పూర్ మార్కెట్ కమిటి పరిధి గొల్లపల్లి గ్రామంలోని పరమేశ్వర కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ లో బుధవారం సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు చేసే పత్తి తేమ శాతం 8 ఉంటే ధర రూ. 7,521/లు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు తాము విక్రయించే పత్తిని తేమ శాతాన్ని 8 నుండి 12 శాతం వరకు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.ఈ శాతం లోపు ఉన్న పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, కమాన్పూర్ మార్కెట్ కమిటి కార్యదర్శి ఈర్ల సురెందర్, సీసీఐ అధికారి గజేంద్ర తైవాడే, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం రాజ్కుమార్ ఆగర్వాల్, కృష్ణ ఆగార్వాల్, రైతు సంఘం నాయకులు శశిభూషణ్ కాచే, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం,ప్రభాత వార్త



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు.. గ్రామానికి చెందిన గాదర్ల హరీష్, రామగిరి స్వామి, భోగం మల్లేశ్వరి. పొలం మొగిలి. బీస్కుల సమతలు మరణించగా వారి చిత్రపటాల పూలమాలలు వేసి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వృత్తుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పూర్తిపెద్ది కిషన్ రెడ్డి మాజీ ఎంపీపీ హత్య చంద్రమోళి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సమ్మయ్య నాయకులు పోతిపెద్ది రమణారెడ్డి. రమేష్ మద్దెల దివాకర్ తదితరులు పాల్గొన్నారు

## కేశనపల్లి గ్రామాన్ని సందర్శించిన డిఎల్పిఓ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో బుధవారం మంథని డిఎల్పిఓ కొమ్మెరె సతీష్ పర్యటించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పలు వార్డుల్లో పారిశుధ్యం నిర్వహణ ఎలా జరుగుతుందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరూ కూడా చెత్తను ఆరుబయట వేయవద్దని, పంచాయతీ సిబ్బందికి చెత్తను అందించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కుటుంబ సర్వేకు ప్రజలు సహరించాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని ప్రజలందరు సహకరించాలని ఎంపీడీవో వి.వరలక్ష్మి కోరారు. సర్వేకోసం ఇంటింటికి వచ్చే అధికారులు, సిబ్బందికి సంపూర్ణంగా పూర్తిస్థాయిలో సహకరించి వారు అడిగిన వివరాలను అందించి కటుంబ సమగ్ర సమాచార నమోదుకు సహకరించాలన్నారు. అధికారులు అడిగిన వివరాలకు తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఎంపీడీవో కోరారు.

## బీ.ఆర్.ఎస్.వీ అధ్యక్షులుగా కొయ్యడ కుమార్ యాదవ్

రామగిరి ప్రభాతవాక్త



మాన్పూర్ మండల భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీ.ఆర్.ఎస్.వీ ) అధ్యక్షులుగా రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మబ్బు హరికృష్ణ, ఉపాధ్యక్షులు అనవేన అశోక్, చిప్పకుర్తి రాజ్ కుమార్, కార్యదర్శి పడాల సాయిలు ఎన్నికయ్యారు. మండల కేంద్రం లోని ఆదివరాహస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో బీ.ఆర్.ఎస్.వీ మంథని నియోజకవర్గం ఇంచార్జి ఇజ్జగిరి సాకేత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, ఆకుల గట్టయ్య, కొయ్యడ రవి, పోలుదాసరి సాయి కుమార్, బొల్లంపెల్లి శంకర్ గౌడ్, కాంపెల్లి రవి, సాగర్ల పవన్, గోవిందుల ప్రవీణ్, నామని లింగయ్య, పెండ్లి నారాయణ, చిందం తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో డీఎల్పీఓ పర్యటన

రామగిరి ప్రభాతవార్తా



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో బుధవారం మంథని డీఎల్పీఓ కొమ్మెర సతీష్ పర్యటించారు. పలు ప్రాంతాల్లో లీక్ అయిన వాటర్ పైప్ లైన్ లను మరమ్మతులు చేయించారు. అదేవిధంగా పారిశుద్ధం పనులను పరిశీలించారు. ప్రజలు ఎవ్వరు బయట రోడ్లమీద చెత్తాచెదారం వేయవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. పచ్చదనము పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. వారి వెంట ఎంపీడీఓ బద్రి శైలజా రాణి,ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పంచాయతీ సెక్రటరీ పెంచాల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలు ఆపకపోతే తగిన ముల్యం చెల్లించక తప్పదు

**-రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు**

గోదావరిఖని,ప్రభాతవార్త:



ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని చిరువ్యాపారుల దుకణాలను, బిఆర్ఎస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ కుల్చివేతలు చేస్తున్నరని కుల్చివేతలు ఆపకపోతే తగిన ముల్యం చెల్లించక తప్పదని కూల్చివేత నిలిపివేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేసారు. గోదావరిఖని మున్సిపల్ అధికారుల కుల్చివేతలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్ శ్రేణులు ముట్టడించారు. బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ కూల్చివేతలు ప్రారంభించడం సరైన విధానం కాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్పోరేషన్ కార్యాలయంలో బైఠాయించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాలనపై నిరసన నినాదాలు చేశారు. పట్టణంలో కూల్చివేతలు నిలిపి వేయాలని కార్పొరేషన్ అధికారులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.... చిరువ్యాపార్ధులకు ఎలాంటి సమాచారం లెకుండా అకారణంగా కుల్చివేతలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే బాధితులకు న్యాయం చేసినా తర్వాతే రోడ్ల వేడల్పు చేపట్టాలని అన్నారు.గోదావరిఖని అరాచాక పాలన సాగుతోందని ఈ ప్రాంతాన్ని స్మశానం చేస్తారా అని ప్రశ్నించారు. గోదావరిఖని లో జనభా తక్కువుతుంది ఇక్కడి వారంతా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలు బయపడే పరిస్థితి నెలకోంది. గత ఎన్నికల సమయంలో మార్పు తీసుకువస్తామని ఒక్క అవకాశం ఇవ్వాలని మాట్లాడి మీరు తీసుకువస్తున్న మార్పు ఇదేనా చిరు వ్యాపారులను అర్టిస్ట్ లను ఫేక్సీ బోర్డు వారి జీవితాలను రోడ్డు మీద పడేయాడమేనా మార్పాఅన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టుగా కార్పోరేషన్ అధికారులు చేస్తున్నారు అధికారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తగిన ముల్యం చెల్లించక తప్పదన్నారు. స్ధానిక చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న తరహాలో దుకణదారులకు చిరువ్యాపారుల షెడ్లు కట్టించిన తర్వాతే కుల్చివేతలు చేయాలని డిమాండ్ చేశారు. కుల్చవేతలు అపాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ ప్రజలందరితో కలసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చెస్తన్నారు. ఇష్టానుసారంగా కూల్చివేస్తూ ప్రజలను వ్యాపారులను ఆర్ధికంగా కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ... దీనికి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు..... ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు ,కార్పోరేటర్లు పెంట రాజేష్ ,పాముకుంట్ల భాస్కర్ , కల్వచర్ల కృష్ణవేణీ, బాదె అంజలి శివకుమార్, శ్రీనివాస్ ,కవిత సరోజిని , నాయకులు అచ్చే వేణు నారాయణ దాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ , తోకల రమేష్ ,సట్టు శ్రీనివాస్ ,నూతి తిరుపతి ,శంకర్ ,సదానందం, మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి, దొమ్మెటీ వాసు , చల్లగురుగుల మెగిళి, ముద్దసాని సంధ్యా రెడ్డి , ఇరుగురాళ్ల శ్రావన్ , రామరాజు ,వెంకన్న, వెంకటస్వామి, అనంద్, కొడిరామకృష్ణ ,అల్లం ఆయులయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఫెర్టిలైజర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభత వార్త .

ఓదెల మండలం లోని కొలనూరు గ్రామంలో శ్రీరామ పెటిలైజర్ ,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపును నూతనంగా ఏర్పాటు చేసినారు బుధవారం శ్రీరామ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాపును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను సరఫరా చేయాలని అదేవిధంగా నాసిరకం మందుల పై షాపు యజమానులు దృష్టి సారించి రైతులు నష్టపోకుండా లాభసాటి పంటలు తీసే విధంగా షాపు యజమానులు అధికారులు ప్రోత్సహించాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు కల్తులేని మందులు అమ్మాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,గోపు నారాయణరెడ్డి జైపాల్ రెడ్డి చ్నిత్తిరెడ్డి విజేందర్రెడ్డి బైరి రవి తదితర పాల్గొన్నారు



# విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఉపాధ్యాయులు

**- సాయంకాలం విద్యార్థులకు స్నాక్స్ అందజేత**

బీర్పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని బీర్పూర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయులు అంతా కలిసి విద్యార్థులకు అండగా నిలబడడం కోసం సాయంకాలం స్పెషల్ క్లాస్లు తీసుకుంటూ వారికి కావాల్సిన ఆహార ఏర్పాట్లు కూడా తమ సొంత ఖర్చులతో చూసుకుంటున్నారు.పదవ తరగతిలో మొత్తం 72 మంది విద్యార్థులు ఉండగా వారికి సాయంకాలంలో స్నాక్స్ గాను ఒక రోజు దాదాపు 300 రూపాయల వరకు ఖర్చు అవుతుందని లెక్కించి ఉపాధ్యాయులు అంతా కలిసి ఐక్యంగా విద్యార్థుల కోసం డబ్బులు సేకరించి స్నాక్స్ అందిస్తున్నారు.స్పెషల్ క్లాస్లు సాయంత్రం వేళలో 4.15 నుండి 5.15 వరు ఏర్పాటు చేశారు.ఈ క్లాసులో బుధవారం నుండి ప్రారంభించనున్నట్లు ప్రదానోపాధ్యాయులు సంగనబట్ల మూర్తి తెలిపారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్న బీర్పూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రదానోపాధ్యాయులకు బీర్పూర్ మండల,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల లక్ష్యం మేరకు బుధవారం మానకొండూర్ మండలంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ శ్రీధర్, ఎంపీడీవో వి.వరలక్ష్మి సారథ్యంలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈసర్వే కోసం మండల వ్యాప్తంగా అధికారులు 127ఎన్యుమరేషన్ బ్లాక్లను ఖరారు చేసి ఒక్కో బ్లాక్కు ఒక్కో ఎన్యుమరేటర్ అధికారి చొప్పున 127మంది ఎన్యుమరేటర్లను నియమించారు. ఒక్కో బ్లాక్కు ఒక్కో ఎన్యుమరేటర్కు వారి బ్లాకులో కేటాయించి 150ఇండ్లను సర్వే చేస్తారు. వారి బ్లాకులో 150ఇండ్లకు మించి ఉంటే అదనంగా మరో ఎన్యుమరేటర్ను అధికారులు నియమించనున్నారు. దీనికోసం ముందుగా ఈసర్వేలో మూడురోజుల పాటు స్టిక్కర్లు అంటించి ఇండ్ల జాబితాను పూర్తి చేస్తారు. ఒక ఇంటి సర్వేకు 30నిమిషాల సమయంతో రోజుకు 10నుండి 15ఇండ్లను సర్వేచేసి ప్రభుత్వం నిర్దేశించిన 15రోజుల గడువులోగా 150ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తిచేయనున్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులం, రాజకీయం, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందించనున్నారు.

# వైస్ ఛాన్స్లర్ సుదర్శన

గోదావరిఖని ,ప్రభాతవార్త:



స్థానిక పీజీ కళాశాల ను శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్.. ఉమేష్ కుమార్ బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో ఉన్నటువంటి సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, తరగతులకు హాజరుకావాలని, సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైనటువంటి కంప్యూటర్ ల్యాబ్ , ఇతర సౌకర్యాలను త్వరలోనే సమకూరుస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. కళాశాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది .సమావేశంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్, సురేష్ కుమార్, రమేష్ రెడ్డి ,రవి ,ప్రసాద్, అజయ్ కుమార్, సావిత్రి ,యాదయ్య, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**అదనపు కలెక్టర్ వేణు**

ప్రభాతవార్త ఎలిగేడు



జిల్లాలో వరి కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని పెద్దపెల్లి అదనపు కలెక్టర్ వేణు అన్నారు బుధవారం తిలిగేడు మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పక్రియ పకడ్బందీగా నిర్వహించాలన్నారు దాన్యం తెచ్చే రైతుల వివరాలు వడ్ల వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసి 17 తేమశాతం ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు చేసిన వడ్ల వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేసి రైతులకు వెంటనే డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు వీరి వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ సంబంధిత అధికారులు ఉన్నారు

# ర్త్రాషస్థాయి క్రీడలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పోచంపల్లి మోడల్ స్కూల్లో చదువుతున్న అక్షయ, ప్రహర్షిక ఇద్దరు విద్యార్థులు సేపక్ తక్రా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ బుధవారం తెలిపారు. ఇటీవల కరీంనగర్లోని రావుస్ స్కూల్లో నిర్వహించిన సెపక్ తక్ర జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ 17విభాగంలో అక్షయ, అండర్ 14విభాగంలో ప్రహర్షిక క్రీడలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. కామారెడ్డి, మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాపోటీలో విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. అలాగే అండర్ 14విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థి లక్ష్మిప్రసన్న అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో జోనల్ విభాగంలో పాల్గొనున్నట్లు తెలిపారు. క్రీడలో రాణిస్తున్న పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మశ్రీ, కేజీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, సేపక్ తక్రా కన్వీనర్ కుమార్, పాఠశాల పిడి పాష, ఉపాధ్యాయులు అభినందించారు.

# సమగ్ర సర్వే నందు ప్రజలు అధికారులకు సహకరించాలి జిల్లా కలెక్టర్



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :** ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి సమగ్ర సర్వేలో ప్రజలు పాల్గొని అధికారులకు సహకరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రజలను కోరారు బుధవారం మండలం లోని పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు. పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ , నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా,



పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం ,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ వకిల్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు

**ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందికి గురిచేస్తే కఠిన చర్యలు**

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో దాన్యం కొనుగోళ్ల విషయంపై జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కటింగ్ పేరిట మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దాన్యం కొనుగోల్లు సాఫీగా సాగాలని గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా చూడాలని,లారీల కొరత లేకుండా చూడాలని,క్లీనింగ్ మిషనరీ కానీ మ్యాచ్రు దాన్యాన్ని వెంట వెంటనే దాన్యాన్ని రవాణా చేయాలని ఐకెపి సెంటర్లలో హమాలీల ఇబ్బంది లేకుండా చూడాలని తాలు తప్ప తరుగు లేకుండా దాన్యాన్ని సేకరించాలని అన్నారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత,డిఎస్‌వో,డిఎంవో అగ్రికల్చర్ ఆఫీసర్,ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలి

**కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సిరిసిల్ల బ్యూరో, తంగళ్లపల్లి నవంబర్ 6** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల, నేరెళ్ల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల, పెద్ద బోనాల, ముష్టిపల్లిలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యం కాంటా వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటికే 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆధ్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.స్టాంప్పింగ్ వేయాలికొనుగోలు కేంద్రాల నుంచి తరలించి ధాన్యం బస్తాలపై సెంటర్ పేరు సరిగ్గా కనిపించేలా ముద్ర వేయాలని ఆదేశించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.










# బ్యాంకు గ్యారంటీ ఆధారంగా మిల్లర్లకు ధాన్యం కేటాయింపు

**రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**
**కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్**

**కరీంనగర్ ,ప్రభాత వార్త:** రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం ప్రకారం తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి.కర్ణన్ అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వరి ధాన్యం మిల్లింగ్ పై సివిల్ సప్లై అధికారులు, వరి ధాన్యం కొనుగోలు ఏజెన్సీల అధికారులు, రైస్ మిల్లర్లతో జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి.కర్ణన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయిస్తామని అన్నారు. వడ్లను తప్ప, తాలు, తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలన్నారు. రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యం ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి అని అన్నారు.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామన్నారు. మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ మిల్లర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, డీఎస్ఓ నర్సింగ రావు, డీసీఓ రామానుజాచారి, అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా బాధ్యులు, పాల్గొన్నారు.

# పథకాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా డిఆర్వో వెంకటేశ్వర్లు బ్యాంకర్లను కోరారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ,బిసి,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సవత్సరంలో సెప్టెంబర్ త్రైమాసకం వరకు జరిగిన ప్రగతిపై



బ్యాంకర్లతో బుధవారం డిసిసి, సమీక్షా సమావేశం నిర్వహించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.

# సిఎం రేవంత్‌ను తిడితే.. పెద్ద లీడర్‌వు కావు

**కౌశిక్.. మాట జారితే కబర్దార్.. పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో భార్య, పిల్లలను ముందుపెట్టి సానుభూతి ఓట్లతో బై లక్‌గా ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీలోని అయ్య, కొడుకు, అల్లుడు చెప్పిన మాటలు విని, ఇష్టానుసారంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నావు. సిఎంను తిడుతే పెద్ద లీడర్‌వు కావు. హుజురాబాద్ ప్రజలకు సేవలు చేస్తే.. నాయకుడిగా గుర్తింపు వస్తుంది. ఇష్టానుసారంగా మొరుగుతున్నావు.. ఇక మాట జారుతే కబర్దార్ నిన్ను రోడ్లపై తిరగనివ్వం, అంటూ రాష్ట్ర పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి బుధవారం సాయంత్రం జమ్మికుంటలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే మాట మాట్లాడితే.. ముందు ప్రభుత్వాన్ని బదనం చేస్తునావు.. వెనుక ప్రభుత్వం బదనం చేస్తున్నావు. అవకాశవాద రాజకీయాలతో ఎమ్మెల్యేగా గెలిచిన నీవు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈరోజు వరకు తిట్టని రోజు లేదు. ఇకనిన్ను క్షమించే ప్రసక్తేలేదు. మాట జారితే.. నిన్ను ఆరిపారేస్తాం అంటూ కౌశిక్‌రెడ్డిపై కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. చేపలంటే తెలియని నీకు.. చేపలు తినని నీవు.. చేపల విలువ నీకు ఏం తెలుసు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బురకలు అనే రకానికి చెందిన చెడగొట్టు చేపలను తీసుకువచ్చి, తెలంగాణ చెరువుల్లో పోయడంతో, ఆ చేపలు ఇతర చేపలను తిని, జీవిస్తు ఉంటాయి. దాని మూలంగా ఈ ప్రాంతంలో గంగపుత్రులు, ముదిరాజ్‌లు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని కృష్ణారెడ్డి గుర్తు చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంరిలీఫ్ ఫండ్) నుండి అనారోగ్యం పాలైన పేదలకు 20వేల రూపాయలే వస్తున్నాయని, అబద్ధపు మాటలు మాట్లాడుతున్నావు కౌశిక్‌రెడ్డి, కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పది సంవత్సరాల కాలంలో ఎంతమందికి లక్ష రూపాయలు ఇప్పించావు తీసుకురా..? అంటూ కృష్ణారెడ్డి కౌశిక్‌రెడ్డికి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైసమిల్లులు బ్రష్టుపట్టిపోయాయని, రైతులు క్వింటాల్‌కు 4-6 కిలోల వరకు తరుగు కింద దోపిడికి గురైనారని, ఆ రైతుల తక్‌పటిలు ఇప్పటికి నా దగ్గర సజీవ సాక్షాలుగా ఉన్నాయని కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. వేలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని బిఆర్ఎస్ పార్టీ నేతల సహాకారంతో ధాన్యాన్ని అమ్ముకుని వారు బాగుపడితే, రాష్ట్రంలో మీరు చేసిన అప్పుల కుప్పలు మీ ప్రభుత్వ అరాచక విధానాలను దివాలా తీసిన ఖజానాను పది మాసాలుగా పడరాని పాట్లు పడుతూ, ప్రభుత్వాన్ని గెంటుకస్తూ, ప్రజల సంక్షేమానికి పాటుపడుతుంటే.. ప్రజల ఆధారణను ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ నేతల పుండకోరి మాటలు పట్టుకుని, హుజురాబాద్ నుండి హైద్రాబాద్ వరకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నువ్వు ఎందుకు మొరుగుతున్నావు. నిన్ను నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి, వారి అవసరాలను, వారి సంక్షేమాన్ని పరిష్కరించే దిశగా అడుగులు వేయంటూ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేకు దిశ, నిర్దేశం చేసారు. అవగాహన లేకుండా, వచ్చిన దానికి, రాని దానికి, చివరికి చేప పిల్లల పంపిణీ విషయంలో కూడా సిగ్గులేకుండా మాట్లాడడం ఎంత వరకు సబబు అంటూ కృష్ణారెడ్డి ప్రశ్నించారు. తీరు మారకపోతే, ప్రజల్లో తిరగనివ్వమని పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు దేశిని కోటి, సుంకరి రమేష్, ఎర్రం సతీష్‌రెడ్డి, పాతకాల అనిల్, సాహెబుహుస్సేన్, పర్శురాం, యండి సలీం, ముద్దమల్ల రవి, మల్లేష్‌యాదవ్, రామారావు, కొడెం రజితలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# సమగ్ర సర్వేలో ఒకే ఇంటికి మూడు స్టిక్కర్లు వేశారు ?



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం లో బుధవారం రోజున ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు రేకొండ గ్రామంలో ఒకే ఇంటికి మూడు స్టిక్కర్లు వేశారని ఇంటి యజమాని దుడ్డేల లక్ష్మీనారాయణ ఆరోపిస్తున్నారు. తమ ఇంట్లో ముగ్గురు కుటుంబ సభ్యులు మాత్రమే ఉన్నామని, నేను, నా భార్య, కూతురు ఉన్నప్పుడు మూడు స్టిక్కర్లు ఎలా వేస్తారని ప్రశ్నిస్తున్నారు. మూడు స్టిక్కర్లలో మూడు వేర్వేరు పేర్లతో ఉన్నాయని అంటున్నారు. ఇలా ప్రజలను అయోమయంలో పడేయకుండా జాగ్రత్తలు పాటించి సర్వే నిర్వహించాలని, ఒక ఇంట్లో మూడు కుటుంబాలు ఉన్నప్పుడు మాత్రమే మూడు వేర్వేరు పేర్లతో స్టిక్కర్లు వేయాలని కోరుతున్నారు.

# చిగురుమామిడి మాజీ సర్పంచ్ మృతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి ఎల్లయ్య బుధవారం రోజన మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందించారని,ఎల్లయ్య మృతి చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాంబారి కొమురయ్య, బొమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, నాగెల్లి రాజిరెడ్డి, ఎస్ కే సిరాజ్,మహంకాళి కొమరయ్య, దేశిని రాజయ్య,తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్

**ప్రభాతవార్త శంకరపట్నం**

మండలంలోని తాటికల్ గ్రామ క్రీడా మైదానంలో కరివేద సదాశివరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్నును ఆదర్శ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరివేద సత్యనారాయణ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటల పోటీలు బుధవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు దేహదారుధ్యాన్ని పెంచుతుందన్నారు టోర్నమెంట్లో మొదటి బహుమతిగా 20000 రూపాయలు రెండవ బహుమతిగా 10,000 గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి కీసర సంపత్ జనగాం శ్రీనివాస్ కీసర వెంకటేశు బీరం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

